

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 28 డిసెంబర్ 2025 | 13 పేజీలు




## కళ్లల్లో కారం చల్లి... కర్రలతో దాడి చేసి వ్యక్తి దారుణ హత్య

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కంట్లో కారం చల్లి కర్రలతో బాది హతమార్చారు. మృతుడు పెద్దపల్లి జిల్లా తురకల మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర మహేందర్‌గా గుర్తించారు. అర్ధరాత్రి ఓ మహిళా ఇంటికి వచ్చిన సమయంలో వారే కర్రలతో కొట్టి చంపినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ సంబంధించిన ఆసభ్యకర వీడియోలను తీసి బ్లాక్‌మేయిల్ చేసినట్లు గ్రామంలో ప్రచారం జరుగుతుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఒలింపిక్స్‌లో పతకాలు సాధించాలి..

### - క్రీడల ప్రోత్సాహమే ప్రభుత్వ ధ్యేయం..

### - రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



క్రీడారంగంలో అత్యున్నత స్థాయి వేదికైనా ఒలింపిక్స్ లో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించేలా ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి పొన్నం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి, స్వతహాగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అన్ని రంగాలతో పాటు క్రీడా రంగాన్ని గణనీయంగా అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికి తీసి వారిని సాంకేతిక పరంగా శిక్షణనిస్తూ ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించినట్లు చెప్పారు. రాబోయే ఒలంపిక్స్ మొదలు ప్రతి ప్రపంచ క్రీడా వేదికల పైన తెలంగాణ క్రీడాకారులు మువ్వన్నెల జెండా ఎగరవేయాలనేది ప్రభుత్వ ఆశయమన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు నిత్యం అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు వెల్లడించారు. భవిష్యత్తులో అథ్లెటిక్స్ , కబడ్డీ వాలీబాల్, ఫుట్బాల్, హాకీ ఖోఖో,బ్యాడ్మింటన్, ఆర్చరీ ఇలా ప్రతి క్రీడాంశాల్లో మెరుగైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. అంబేద్కర్ స్టేడియంలో అదునాతన వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర క్రీడారంగంలో కరీంనగర్ జిల్లా ముందంజలో నిలిపేందుకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ రిటైర్డ్ ఏడీ సిద్ధారెడ్డి సహా పలువురి నేతృత్వంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. నిత్యం రాజకీయ ఒత్తిళ్లతో జీవనం కొనసాగించే ప్రతి ఒక్కరు (మిగతా 2లో)

## నట్టల నివారణతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుంది

### - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**

మండలంలోని పెద్దనక్కలపేట గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ (డీవర్మింగ్) కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ (డీవర్మింగ్)ఎంత అవశ్యకమో పెంపకం దారులకు మంత్రి వివరించారు. నట్టల మందు త్రాగించడం వలన పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు బరువు పెరుగుదల, మాంస ఉత్పత్తి, ప్రజనన సామర్థ్యం పెరుగుతాయని, నట్టల వల్ల కలిగే రోగాలు, మరణాలు తగ్గుతాయని తెలిపారు. ప్రతి పెంపకదారుడు శాఖ సూచనల మేరకు కాలానుగుణంగా పశువులకు డీవర్మింగ్ చేయించాలని మంత్రి సూచించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. బి. ప్రకాష్ గొర్రెలు, మేకలకు నట్టల (మిగతా 2లో)



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న సూర్య దినపత్రిక



### - క్రమశిక్షణకు మారుపేరులా నిలుస్తున్న యాజమాన్యం పని తీరు భేష్

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2లో

## పత్రికలు సామాజిక చైతన్యానికి ప్రతీకలు

### - అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

2లో

### - సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



# ఒలింపిక్స్‌లో పతకాలు సాధించాలి...

(మొదటి పేజీ తరువాయి)

క్రీడల్లో భాగస్వాములు అయితే మానసి కొల్లాసంతో పాటు శరీర ధారుఢ్యం అలవర్చు కునే అవకాశముందు అన్నారు. తమలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు వెటరన్స్ మొదలు సీనియర్ సిటిజన్ వరకు వయసును లెక్కచేయ కుండా ఎంతో ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొనడం సంతోషదాయకమ న్నారు. వీరిచ్చిన స్పూర్తితో యువ క్రీడాకారులు తమ నచ్చిన క్రీడాంశంలో రాణించాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఆయన వివిధ జిల్లాల నుండి విచ్చేసి మార్చ్ ఫాస్ట్ లో పాల్గొన్న క్రీడాకారుల నుండి గౌరవ వందనాలు స్వీకరించారు. అనంతరం పతకావిష్కరణ చేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో దాదాపు మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజన్ కుమార్ , తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్, డివైఎస్ ఓ శ్రీనివాస్ , కరీంనగర్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ చాట్ల శ్రీధర్ ,నీలం లక్ష్మణ్, డి.లక్ష్మి, కిషన్ రావు, శిరీష, శాట్జ్ రిటైర్డ్ ఏడీలు నాగిరెడ్డి సిద్ధారెడ్డి,కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం....**

**- ఎంపీ ఈటెల**

వయస్సు నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడల్లో భాగస్వాములు కావాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. ఆయన శనివారం రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆటవిడుపుగానే కాకుండా ఆరోగ్యకర జీవనానికి దోహదపడతా యన్నారు.నేటి తరం ఉరుకుల పరుగుల జీవనంలో అనేక ఒత్తిళ్లతో చిన్నతనంలోనే షుగర్, కిడ్నీ క్యాన్సర్ వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. వీటిని అధిగమించేందుకు క్రీడల్లో భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పాఠశాల మొదలు కళాశాల అన్ని స్థాయిల్లో ప్రతిభావంతుల్ని గుర్తించి ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఖేలో ఇండియా కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. గతానికి భిన్నంగా వేలకోట్ల రూపాయలు క్రీడా రంగానికి కేటాయించడం మూలంగా కామన్వెల్త్ , ఏషియన్, ప్రపంచ స్థాయి పోటీల్లో గణనీయమైన ప్రగతి సాధించినట్లు ప్రధాని మోడీ నిన్న జరిగిన ఎంపీల సమావేశంలో పేర్కొన్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత ప్రగతి సాధించి ప్రపంచ వేదికల పైన భారత్ విశ్వ విజేతగా నిలుస్తుంది అన్నారు. కంప్యూటర్లు సెల్ ఫోన్లతో సాఫ్ట్వేర్లకే పరిమితం కాకుండా మానవ సంబంధాలు మెరుగుపరుచుకుని, ప్రతి ఒక్కరు మెరుగైన జీవనశైలి అలవర్చుకుని ఆరోగ్య భారతాన్ని నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బొడిగ శోభ, రాజన్న వరాల జ్యోతి పాల్గొన్నారు.

## నట్టల నివారణతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుంది

(మొదటి పేజీ తరువాయి)

మందు త్రాగించటం వలన కలుగు ప్రయోజనాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ నల్ల మల్లవ్వ, ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్, స్థానిక ఉపసర్పంచ్ బాధినేని వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, ఇతర గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రముఖులు నల్ల శ్రీహరి, చంద్రకాంత్ లు, మండలంలోని రాయపట్నం, బీఎస్సీ గూడెం, దుబ్బలగూడెం, నాగారం గ్రామాల సర్పంచ్‌లు రాందేని మొగిలి, గోపు రాజన్న, దస్తూరి నర్సయ్య, పశువైద్య పశుసంవర్ధక అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి. నరేష్, ధర్మపురి మండల పశువైద్యాధికారి డా. దుంపల వేణుగోపాల్, నియోజకవర్గంలోని ఇతర మండలాల పశువైద్యులు డా. శ్రీప్రియ, డా. తిరుపతి గౌడ్, డా. రవీందర్, డా. హేమలత, డా. బద్దం రాజేందర్ రెడ్డి, డా. సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.



## పత్రికలు సామాజిక చైతన్యానికి ప్రతీకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సమాజంలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, సామాజిక చైతన్యంలో వార్తా పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నా యని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 'సూర్య' దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సమాచారం వేగంగా అందుతున్నప్పటికీ, వార్తా పత్రికలకు ఉన్న విశ్వసనీయత చెక్కుచెదరలేదని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలోనూ పత్రికలు వారధిగా పనిచేస్తున్నాయని తెలిపారు.నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తూ 'సూర్య' దినపత్రిక తనదైన గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రచ్చ మధు, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి మహమ్మద్ రఫీక్ తోపాటు ఆయా మండలాల సూర్య దినపత్రిక విలేకరులు శ్రీనివాస్,మహమ్మద్ షరీఫ్, దినేష్,అనిల్ రావు భీమనాతిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న సూర్య దినపత్రిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజల సమస్యలు అధికారులకు చేరేలా కథనాలు రాసి వాటి పరిష్కారానికి కారణమవుతున్న నేటి దినపత్రిక సూర్య పని తీరు భేష్ అని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ ప్రశంసించారు. శనివారం జగిత్యాల కలెక్టరేట్ లోని తన చాంబర్ లో సూర్య 2026 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మండలాల్లో సూర్య దినపత్రిక విలేఖరులు క్రమశిక్షణతో పని చేసి అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యలను తమ కథనాల ద్వారా ఎత్తి చూపుతూ వాటి పరిష్కారానికి చొరవ చూపుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో విలేఖరులను ప్రోత్సహిస్తూ ప్రజల మనసులు గెలుచుకునేలా మెదులుతున్న సూర్య దినపత్రిక యాజమాన్యాన్ని అభినందించారు. నూతన సంవత్సరంలో అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులతో మమేకమై సూర్య దినపత్రిక మరింత వెలిగి సమాజానికి వెలుతురు పంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గుర్రం చంద్రశేఖర్, కోరుట్ల ఆర్సి ఇంచార్జి సతీష్, పాత్రికేయులు గంటే మహేష్, కదర్ల రంజిత్, గాజుల శ్రీనివాస్ తో పాటు సిరిపురం నరహరి పాల్గొన్నారు.




# రామగుండం కమిషనరేట్ లో తగ్గుముఖం పట్టిన ప్రధాన నేరాలు

## -పోలీసుల పనితీరుపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం -గంజాయి, మత్తు పదార్థాల రహిత కమీషనరేట్ నిర్మాణానికి కృషి

## -రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్థిక లాభం కోసం జరిగే హత్యలు, దోపిడీలు, ఇండ్లల్లో జరిగే దొంగతనాలు, నేరపూరిత నరహత్యలు, అల్లర్లు, అత్యాచారం, మోసం, హత్యాయత్నం వంటి ప్రధాన నేరాలు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది తగ్గుముఖం పట్టాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ మేరకు శనివారం 2025 సంవత్సరానికి సంబంధించిన రామగుండం పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదికను సీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ప్రజలకు పోలీసులు అందించిన సేవలు, నేరాలు నియంత్రణకు తీసుకుంటున్న చర్యల పై ఆయన మీడియాకు వివరించారు. మెరుగైన నివారణాత్మక పోలీసింగ్, పటిష్టమైన నిఘా, అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం తో ఈ ఏడాది పటిష్టమైన పోలీసు సేవలు అందించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కిడ్నాప్లు, దాడుల్లో తీవ్ర గాయాలు కావడం, దొంగతనాలు వంటి కొన్ని నేరాలలో పెరుగుదల కనిపించినప్పటికీ, నిరంతర పర్యవేక్షణ, పోలీసుల దృశ్యమానత పెంపు, ప్రజల భాగస్వామ్యంతో కూడిన కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ చర్యల ద్వారా నేరాల గుర్తింపు, ప్రతిస్పందన మరింతగా బలపడిందని తెలిపారు. దీంతో ప్రజా భద్రత మరింతగా మెరుగుపడి, పోలీసులపై ప్రజల కు నమ్మకం పెరిగిందని చెప్పారు. 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 లో ఆస్తి నష్టం యొక్క రికవరీ శాతం 22 శాతం పెరిగిందని, సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ద్వారా ఇది సాధ్యమైందని వివరించారు. రాబోయే నూతన సంవత్స రంలో నేర నియంత్రణ, ప్రజా భద్రత, మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల పై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు గంజాయి, మత్తు పదార్థాల రహిత కమీషనరేట్ నిర్మాణానికి కృషి చేస్తానని సీపీ భరోసా ఇచ్చారు. నూతన సంవత్సరంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా, ప్రజలు నిర్భయంగా జీవించే వాతావరణాన్ని కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ మరింత పెంచి, నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ, షీ-టీమ్స్, హెల్ప్ డెస్క్‌లను మరింత బలోపేతం చేసి, మహిళలు, యువతులు ఎలాంటి భయం లేకుండా బయటకు వెళ్లే పరిస్థితిని కల్పిస్తామని తెలిపారు. ముఖ్యంగా మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తనకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్




హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల విలువైన ప్రాణాలు కోల్పోకుండా ప్రజలు స్వచ్ఛందంగా నియమాలను పాటించాలని కోరారు. అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, డిజిటల్ అరాచకాలను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తతే ప్రధాన రక్షణ అని అన్నారు. ఈ ఏడాది మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లోని ఎస్‌బీఐ బ్రాంచ్-2లో ఒక భారీ ఆర్థిక మోసపు కేసులో నగదు దుర్వినియోగం, 360 నిజమైన గోల్డ్ లోన్ ఖాతాల నుండి 20.154 కిలోల బంగారం అపహరణకు గురైతే, ఆ బంగారం పూర్తిగా రికవరీ చేయడం గర్వంగా ఉందన్నారు. 42 నకిలీ గోల్డ్ లోన్ ఖాతాల ద్వారా 4.2 కిలోల బంగారం చూపించి, ఎలాంటి బంగారం తాకట్టు పెట్టకుండా రూ.1.75 కోట్ల రుణం పొందినట్లు విచారణలో తేలిందని, ఈ నేరంలో ఉన్న ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేసి భవిష్యత్తులో ఇలాంటి నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గడిచిన జూలై మాసంలో మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులు ఆత్రం లచ్చన్న, చౌదరి అంకుభాయి అలియాస్ అనితక్క లొంగిపోయినట్లు తెలిపారు. అలాగే మొత్తంగా కమిషనరేట్ పరిధిలో 7,50,589 కేసులు నమోదు చేశామని, ఆ కేసులలో రూ. 22,89,96,145 లు జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేసినప్పుడే శాంతియుత, సురక్షిత సమాజం సాధ్యమవుతుందని, ఏ చిన్న సమాచారం అయినా పోలీసులకు అందించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
ఆదివారం 28 డిసెంబర్ 2025 3


# జర్నలిస్టులకు నష్టం చేకూర్చే జీవో 252ను సవరించాలి

**- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా - అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందించాలి**

**- జర్నలిస్టుల సంక్షేమపై ప్రభుత్వ కాలయాపనను సహించబోము - రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన**




**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నంబర్ 252 జర్నలిస్టుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజేహెచ్ 143) జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. జీవోను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ, ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల వల్ల క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మెజారిటీ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశాన్ని కోల్పోతారన్నారు.




జీవోను రూపొందించిన విధానం జర్నలిస్టుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాస్తుందని లాయక్ పాషా మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో జర్నలిస్టులు తమ ప్రాణాలను, ఉద్యోగాలను పణంగా పెట్టి పోరాడారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమికను పోషించిన జర్నలిస్టు సమాజంపై ప్రభుత్వం కక్ష గట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా ఈ జీవోను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వ కాలయాపన విధానం సరైంది కాదన్నారు. 252 జీవోను సవరించడంతోపాటు జర్నలిస్టుల సంక్షేమం కోసం సత్వర చర్యలు తీసుకోని ఎడల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్‌ల నేతృత్వంలో భారీ ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తామని లాయక్ పాషా హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేహెచ్ 143 ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా టెమ్జు అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్‌లతోపాటు వివిధ మండలాల ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గం, యూనియన్ నాయకులు, సుమారు 100కు పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ**

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లాలోని ఆశ వర్కర్లందరూ కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా చేపట్టడం జరిగింది. అనంతరం జాయింట్ కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మంజుల,భారతి,గాయత్రిలు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో భాగస్వాములమై పనిచేస్తున్న ఆశ వర్కర్ల సమ



స్యల పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పెండింగ్ సర్వేలో డబ్బులను అందించాలని,ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని లేకుంటే రానున్న రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ధర్నాకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మద్దతు తెలిపి ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్‌లో చేసే లెప్రసి సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలని,మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో వున్న లెప్రసీ సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో వున్న పల్స్ పోలియో,స్థానిక ఎన్నికల ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలని, ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి.పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.కేంద్రం పెంచిన పారితోషికాలను రాష్ట్ర ప్రభుత్వం యదావిధిగా అమలు చేయాలని, 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జయశీల,కస్తూరి,లత,చంద్రకళ, లావణ్య,జమున, గీత,స్రవంతి,తార,రేణుక,భూలక్ష్మి పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మహంకాళి దేవి బోనాలు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన శ్రీ మహంకాళి ఆలయ ప్రతిమ వార్షిక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం మహంకాళి దేవి అమ్మవారికి ప్రతి ఇంటి నుండి అమ్మవారికి బోనాలు సమర్పించారు. శివసత్తుల పూనకాలతో బైండ్ల వారి ఆటపాటలతో ఊరేగింపుగా వెళ్లి బోనాలను సమర్పించారు. అనంతరం అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.



## పొత్తూరులో సిసి కెమెరా ఏర్పాటు

**- ప్రారంభించిన సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్**

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని పొత్తూరు గ్రామంలో మూడవ వార్డు సభ్యులు తోడేటి సతీష్ స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా గ్రామ కూడల్లో కెమరాలను ఏర్పాటు చేస్తామన్నారు. విపిఓ కొమురయ్య పాల్గొని, సీసీ కెమెరాను ఏర్పాటు చేసిన సతీష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కదురు శేఖర్,బండారి మహేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, కుంభం శ్రీను, మహేందర్, శ్రీనివాస్, చెరుకు అభి, కార్తీక్, అనిల్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థాన పాలక వర్గ ఎన్నికలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థాన పాలకవర్గ కమిటీ రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎన్నికల నిర్వహించారు. అధ్యక్షులుగా బండి చైతన్య, ఉపాధ్యక్షులుగా ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,కోడం రమేష్,బత్తిని మల్లేశం,సామల గణేష్,సామల రమేష్ ప్రధాన కార్యదర్శిగా రాపెల్లి ఆనందం,కోశాధికారులుగా సుద్దాల కరుణాకర్,ఆసాని లక్ష్మారెడ్డి,సంయుక్త కార్యదర్శులుగా మచ్చ విజయ్,క్యారం జగత్,సాంస్కృతిక కార్యదర్శులుగా పడిగల రాజు,జూకంటి శివశంకర్, ప్రచార కార్యదర్శులుగా చెన్నమనేని ప్రశాంత్,ఎడమల శ్రీధర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎడమల బాల్ రెడ్డి,రంగు అంజయ్య,కొండన్నపేట ఆంజనేయులు,జిందం సంతోష్,దొందడి రమేష్, విశ్వనాథుల రమేష్, పరికిపండ్ల రమేష్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను గ్రామ సర్పంచ్ మోర లక్ష్మి రాజం, ఉప సర్పంచ్ అసాని శ్రీకాంత్ రెడ్డి, ఎన్నికల అధికారి ఎడమల హనుమంత రెడ్డిలు సన్మానించారు.

## సర్పంచ్ కనుకయ్యకు సన్మానం

**- జెడ్పిహెచ్ఎస్ అభివృద్ధి కమిటీ**

**సూర్య బోయినపల్లి**



మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఎనుగుల కనకయ్య టిఎన్జిఓఎస్ ఫంక్షన్ హాల్‌లో విలాసాగర్ జెడ్పిహెచ్ఎస్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓఎస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, జెడ్పిహెచ్ఎస్ అభివృద్ధి కమిటీ జనరల్ సెక్రటరీ గడప కోటేశ్,ట్రెజరర్ రుద్ర ఆంజనేయులు పాల్గొన్నారు. సత్తయ్య,కొండ రాజయ్య, స్వదేశ్ కుమార్, పొలాడి వెంకటేశ్వర రావు, చారి, గడప నారాయణయ్య, ముమ్మడి శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రుద్రంగి**




రుద్రంగి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గంను శనివారం రోజున ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎలిగేటి సూర్యకిరణ్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షుడిగా ఎలిగేటి ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల గంగాధర్, కోశాధికారిగా పోగుల మోహన్, సలహాదారుడిగా తుమ్మనపల్లి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎలిగేటి సూర్య కిరణ్ మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నూతన మండలంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంతో పాటు పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలల కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు నంద్యాడపు అంజయ్య, బింగిశెట్టి వెంకటేష్, కుర్మచలం సత్యనారాయణ, సుడిగేపు పరుశురాంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ జీవితంలో పదవీవిరమణ తప్పనిసరి

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య సారంగాపూర్**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ తప్పనిసరి అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.సారంగాపూర్ మండలంలోని రంగపేట మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మండలోజు వేణుగోపాల్ రిటైర్మెంట్ సందర్భంగా వేణుగోపాల్ శోభా దంపతులకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విలువలు పెంచడం లో అక్షరాస్యత పెంచడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమన్నారు.పట్టణానికి దూరంగా మారుమూల




ప్రాంతాల్లో విద్య బోధన చేస్తూ విద్యార్థులు తల్లి దండ్రుల మన్నలను పొందడం అంత సులభం కాదు అన్నారు.విద్య ద్వారానే సమాజంలో సామాజిక అసమానతలు తొలగిపోతాయి అన్నారు.

పదవీ విరమణ తర్వాత వారి జీవితం కుటుంబంతో గడుపుతూ, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రంగపేట్ వడ్డెర కాలనీ సర్పంచ్లు ఎదుల శేఖర్,పల్లపు మాధవి బాపిరాజు, ఉప సర్పంచ్లు నరేష్, మల్లేష్, ఎంపీడీవో మహమ్మద్ సలీం,మండల విద్యాధికారి కిషోర్, నాయకులు తిరుపతి వేణు ఉపాధ్యాయ సంఘం నాయకులు నరేందర్ రావు,ఆనంద్ రావు, వోడ్నాల రాజశేఖర్,ప్రసాద్ రావు, అమర్నాథ్ రెడ్డి, దేవయ్య, జయ సింహా రావు,మహిపాల్ రెడ్డి, సురేష్, వంశీ, జగన్ విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎంఅండ్‌హెచ్ఓ శ్రీనివాస్ ఆకస్మిక మృతి

## - కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శనివారం తెల్లవారు జామున ఆకస్మికంగా మృతి చెందారు.మృతి విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఉదయం డా.శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైద్య రంగంలో డా.శ్రీనివాస్ చేసిన సేవలను గురు చేసుకున్నారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. డాక్టర్ శ్రీనివాస్‌కి నివాళులు అర్పించిన వారిలో జగిత్యాల జిల్లా వైద్య అధికారులు,వివిధ హోదాల్లో ప్రభుత్వ అధికారులు నాయకులు తదితరులు ఉన్నారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలి

## - మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్

**సూర్య మెట్‌పల్లి**

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు మంజూరు చేయాలని మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే హెచ్ 143 అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హెచ్ 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు శనివారం చలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ నుండి జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్‌గా



ఉన్న కాలంలో రాష్ట్రంలో 23వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి తన ఇష్టానుసారంగా జర్నలిస్టులకు అన్యాయం చేకూర్చే విధంగా జీవో నెంబర్ 252ను తీసుకువచ్చి మీడియా జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్టులు అని విభజించి అక్రిడేషన్లకు కోత విధించారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గతంలో కేటాయించిన అక్రిడేషన్‌ల విధానాన్ని అనుసరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోరుకంటి విజయ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బెజ్జారపు నవీన్, జిల్లా కోశాధికారి ఏనుగందుల గోపి గౌడ్, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బండారి శివకుమార్, కోశాధికారి దురిశెట్టి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నాకర్, ముఖ్య సలహాదారులు మ్యాడారపు మారుతి, మనోహర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లించకపోతే... స్కూళ్లకు తాళాలు వేస్తాం

**సూర్య మల్లాపూర్**



మన ఊరు-మన బడి పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే స్కూళ్లకు తాళాలు వేస్తామని కాంట్రాక్టర్లు స్కూళ్లలో వినతి పత్రం అందజేసారు. తరగతి గదుల నిర్మాణ, మరమ్మత్తుల పనుల బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ మల్లా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కాంట్రాక్టర్లు రంగు రామగౌడ్, వెలుపుల గంగారెడ్డిలు శనివారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా రంగు రామగౌడ్ మాట్లాడుతూ... పనులు చేసి మూడేళ్ళు గడుస్తున్నా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశా రు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి జనవరి 10లోపు పెండింగ్‌లోని బిల్లులు చెల్లించాలని లేని యెడల పాఠశాలలకు తాళాలు వేసి పెద్దఎత్తున నిరసన చేపడతామని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

# గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య మేడిపల్లి /భీమారం**



మండలంలోని ఓడ్యాడ్ గ్రామంలో పశు వైద్య, పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం రోజు గ్రామంలోని గొర్రెలకు, మేకలకు ప్రభుత్వం ఉచితంగా అందించే నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మన ప్రశాంత్,గొర్రెల మేకల పెంపకం దారులు,గ్రామ ప్రజలు, పశు వైద్య సిబ్బంది జేవీవో గంగజమున,ఓఎస్ రాజంలు పాల్గొన్నారు.

# సారంగాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడుగా సురేందర్

**సూర్య సారంగాపూర్**





సారంగాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడుగా అర్పపల్లి గ్రామ సర్పంచ్ సొల్లు సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సారంగాపూర్ సర్పంచ్‌ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా ధర్మనాయక్ తండా సర్పంచ్ భూక్యా సంతోష్ నాయక్ ను,ఉపాధ్యక్షులుగా పెంబట్ల గ్రామ సర్పంచ్ కోలపాక రాధ రాజు, లక్ష్మీదేవి పల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల శేఖర్, రంగంపేట సర్పంచ్ ఎదుల శేఖర్,కార్యదర్శిగా ఒడ్డెరా కాలనీ సర్పంచ్ పల్లపు మాధవి, కోశాధికారిగా మర్రిపెల్లి అశ్వినీ,కార్యవర్గ సభ్యులుగా పోచంపేట సర్పంచ్ రెంటం జగదీష్, కొత్తూరి పుష్పనాథ్, మైనేని రుషేంద్ర, ప్రమీల, భూక్యా భారతి, గడ్డం గంగారాం లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కాగా నూతన సర్పంచ్‌ల ఫోరంను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు. కాగా మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సొల్లు సురేందర్ మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సర్పంచ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ హఠాన్మరణం

## - నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శనివారం ఉదయం హఠాన్మరణం చెందారు.ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకుల శ్రీనివాస్ నివాసాన్ని సందర్శించి అయన పార్థివ దేహానికి పూలతో నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ రంగంలో అంకితభావంతో పనిచేస్తూ, బాధ్యతాయుత అధికారిగా మంచి గుర్తింపు పొందిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఆకస్మిక మరణం వైద్య ఆరోగ్య శాఖకు తీరని లోటుగా పేర్కొన్నారు. అలాగే జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత,బి.రాజ గౌడ్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.శనివారం ఉదయం ఈ విషాద వార్త వెలువడగానే వివిధ స్థాయి అధికారులు వైద్య విభాగం సిబ్బంది అధిక సంఖ్యలో ఆయన ఇంటికి చేరుకున్నారు. ఆయనతో కలిసి పనిచేసిన పలువురు అధికారులు భావోద్వేగానికి లోనయ్యారు. సేవాభావంతో మానవీయ విలువలతో విధులు నిర్వహించిన వ్యక్తిగా డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఎప్పటికీ గుర్తుండిపోతారని పలువురు అభిప్రాయపడ్డారు.

# బేతన హాస్పిటల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య మేడిపల్లి / భీమారం**



భీమారం మండల కేంద్రంలో శనివారం రోజు నూతనంగా ప్రారంభమైన బేతని హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్య క్రమంలో భీమవరం మేడిపల్లి రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. భీమారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మేడిపల్లి మండల మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, భీమారం గ్రామ శాఖ ప్రెసిడెంట్ బక్కూరి నరేష్, నాయకులు శంకర్ గౌడ్, స్వామి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# రేకులపెల్లి గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులుగా శ్రీనివాస రావ్

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం రేఖులపెల్లి గ్రామ శ్రీ లక్ష్మి నరసింహ లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులుగా రేఖులపెల్లి గ్రామానికి చెందిన జక్కినపెల్లి శ్రీనివాస్ రావ్‌ను రేఖులపెల్లి గ్రామ ప్రజలు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.క్యాషియర్‌గా జాడి నగేష్, సభ్యులు కొల్లూరి లింగయ్య, సునారి మోహన్, బోదాసు అంజయ్య, పంజాల శ్రీన్ను, షాకపురపు నర్స య్య, కాసరపు లచ్చయ్యలను గ్రామస్తులు ఎన్నుకున్నారు. ఇట్టి కమిటి రైతులకు ప్రతి పంటకు నీరు అందించి ఎలాంటి మరమ్మత్తులైన చేయించి రైతులకు అందు బాటులో ఉంటు సేవలు అందిస్తానని ఈ సందర్భంగా శ్రీనివాస్ రావ్ అన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పడి పూజ

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. గురుస్వామి వినోద్ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో అయ్యప్పస్వామి అభిషేకం చేసారు. పూజలో అయ్యప్ప నామస్మరణ, భక్తులు ఆలాపించిన పాటలు ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమ అశ్విన్ కుమార్ గుప్తా, కార్యదర్శి చింత శశిధర్ గుప్తా, కోశాధికారి నూనె శ్రీనివాస్ గుప్తా, భక్తులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 28 డిసెంబర్ 2025




# నాణ్యత ప్రమాణాలతో బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

### - పంటల మార్పిడితోనే భూసారం పెంపు - రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

### - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

నాణ్యత ప్రమణాలతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించి పంట మార్పిడి చేస్తేనే భూసారం తిరిగి అధిక లాభాలు వస్తాయని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండలం, పెద్దరాత్ పల్లి, మీర్జాంపేట గ్రామాల్లో సమ్మక్క, సారలమ్మల గద్దెల వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణ కోసం రూ 2 కోట్ల 55 లక్షల రూపాయలతో శంకుస్థాపనలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రైతులు పంటల మార్పిడి పై శ్రద్ధచూపాలన్నారు. అలాగే,రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దీనివల్ల పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలను వేసేందుకు శ్రద్ధ చూపాలన్నారు. ఈ పంటవల్ల సుదీర్ఘకాలం లాభాలు వస్తాయన్నారు. వచ్చే జూన్ మాసంలో రైతులకు పంటలపై సూచనలు సలహాలు ఇచ్చేందుకు పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ శాస్త్రజ్ఞులతో సదస్సు నిర్వహించనున్నట్టు చెప్పారు. రైతులకు మేలు చేయడమే ఒక రైతు బిడ్డగా తన ధ్యేయమని



ఆయన తెలిపారు. ప్రజా పాలనలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని టేలెంట్ ప్రాంతం నుండి కాలువ నీరు ప్రాంత రైతులకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని రైతులు పండించిన పంట అనంతరం కొయ్య కాలును కాల్చ వద్దని తద్వారా భూమిలో ఉన్న సారవంతం కోల్పోతామని తెలిపారు. నియోజకవర్గంలోని కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసేందుకు ఉపాధి హామీ పథకం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గతంలో తాను సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చినప్పుడు ప్రజల కోరిక మేరకు బీటీ రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చానని అలాగే రోడ్లపై కేజీ వీల్స్ నడపకుండా చూడాలని రైతులను కోరారు. రోడ్డు నిర్మాణానికి ఇరు ప్రక్కల ఉన్న రైతులు 33 ఫిట్ల రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, సర్పంచులు, నాయకులు తులా మనోహర్ రావు,బంగారి రమేష్, ఈద సత్యనారాయణ రెడ్డి, పోశాల శైలజ సదానందం, రావిచెట్టి లత సారయ్య, రేకుల రఘు, మొగిలి సదానందం, సబ్బని రాజమల్లు, విష్ణువర్ధన్, మూల శ్యామల కుమారస్వామి, మేడి అశోక్ గౌడ్, గుడ్ల సంపత్, నేదురు రమేష్, కాల్వ వేమారెడ్డి,బాలే శివప్రసాద్,జంగిలి రాజేష్, చీర ఓదెలు,ఆవుల రామన్న,ముష్కే కిరణ్, చిక్కుల వంశీ పలు గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# జీవో 252 వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల ఆందోళన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252ను వెంటనే సవరించాలని పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజేహెచ్143 యూనియన్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. అనంతరం ఆడిషినల్ కలెక్టర్ వేణుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజేహెచ్-143 టెంజూ జిల్లా అధ్యక్షుడు కొట్టె సధానందం, టియుడబ్ల్యూజేహెచ్-143 ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, నాయకులు ఎర్రోజు వేణులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 23వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండల స్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్వహించడం



దారుణమన్నారు. గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్‌కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు. కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని,విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్‌పై, అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజేహెచ్-143 టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దసాని సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్, జిల్లా నాయకులు తిర్రీ తిరుపతి గౌడ్, కీర్తి రమేష్, దొమ్మటి రాజేష్, ఎన్డి తివారి, అర్కుటి మల్లేష్ యాదవ్, చిలపు కిషన్, కొయ్యడ తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, దుర్గం లక్ష్మణ్, తిర్రి సుధాకర్ గౌడ్, మార్వాక అంజి, డీఎల్ఎన్ చారీతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కొండూరుకి ఘన సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గత 20 సంవత్సరాలుగా సహకార సంఘాలు, బ్యాంకులు ,రైతులకు సేవలందించిన కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పదవీ విరమణ పొందగా శనివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని కొండూరి రవీందర్‌ను కాల్వ శ్రీరాంపూర్ నాయకులు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ లు చదువు రామచంద్రారెడ్డి, సుముఖం రవీందర్ రెడ్డి, గజవెల్లి పురుషోత్తం, కొట్టే సమ్మయ్య,మాజీ వైస్ చైర్మన్ కామిడి సంధ్య వెంకట్ రెడ్డి, సీఈవోలు




కొల్లేటి శ్రీనివాస్, బోడకుంట్ల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క జాతరకు విస్తృత ఏర్పాట్లు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం హనుమంతునిపేట సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేపట్టనున్నట్లు సర్పంచ్ మేడగోని శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ మేకల కుమార్ తెలిపారు. జాతర కమిటీ చైర్మన్‌గా పోల్సాని సుధాకర్ రావు, వైస్ చైర్మన్‌గా కందుల సదయ్య ఎన్నికైన సందర్భంగా వారిని సమీప గ్రామాల సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్, ఉప సర్పంచ్ ఘనంగా సన్మానించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. జాతర సమీప గ్రామాల సర్పంచ్‌లు, ప్రముఖులతో కలిసి చర్చించి జాతర నిర్వహణకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

**- పెద్దపల్లి డిసిపి రాం రెడ్డి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రామ్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపదం మోపాలని ఆదేశించారు. సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణరావు రూరల్ ఎస్సై మల్లేష్, సిబ్బంది ఉన్నారు.

## రిపబ్లిక్ డే క్యాంపు ఎంపికైన ఎన్ సి సి కేడెట్ అభిరామ్

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి నాగరాజు శివజ్యోతిల కుమారుడు అక్కినపల్లి అభిరామ్ జనవరి 2026 న్యూఢిల్లీలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక రిపబ్లిక్ డే క్యాంపు(R.D.C) కి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో తమ క్రమశిక్షణ, ఐక్యత, మరియు దేశభక్తిని ప్రదర్శించనున్నారు. అభిరామ్ ఎంపిక ఆయన యొక్క అంకితభావం క్రమశిక్షణ మరియు కఠిన శ్రమకు నిదర్శనమని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభిరామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మురికి కాల్వలను పరిశీలించిన కమాన్ పూర్ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధి లోని బాపూజీ నగర్‌లో మట్టితో నిండి పోయిన మురికి కాలువను సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ శనివారం ఉదయం పరిశీలించారు. కాలువలో పేరుకుపోయిన మట్టివల్ల నీటి ప్రవా హం అడ్డంకి పడటంతో స్థానిక నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ఆయన ప్రత్యక్షంగా గమనించారు. ఈ సందర్భంగా సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, కాలువలోని మట్టిని తొలగించి శుభ్రత పనులు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# పట్టణ అభివృద్ధిలో భాగంగా మా దుకాణాలను కూడా కోల్పోయాం

### - కానీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యామ్నాయం చూపించారు
### - ఒక్కరి కోసం అభివృద్ధి పనులు ఆగిపోవడం సరికాదు

**సూర్య-గోదావరిఖని**

పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్ల వెడల్పు కార్యక్రమానికి తమ దుకాణాలను ప్రజల కోసం త్యాగం చేశామని ఇక్కడి శివాజీ నగర్ వస్త్ర వ్యాపారులు, బుక్క దుకాణదారులు, ఫ్లవర్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు మీడియాకు తెలిపారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయా సంఘాలకు చెందిన ప్రతినిధులు మాట్లాడుతూ ఊరు బాగుపడితే వ్యాపారాలు కూడా పెరుగుతాయి అనే కనీస సోయి కూడా లేకుండా కొంతమంది వ్యవహరిసున్న తీరు గర్హనీయమని అన్నారు. ఇక్కడ గెలిచిన ఏ ఎమ్మెల్యే కూడా ఏ ఒక్క రోజు కూడా ఊరు అభివృద్ధి కోసం ఆలోచించిన దాఖలాలు లేవని, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గెలిచిన వెంటనే అభివృద్ధికి శ్రీకారం చుట్టారని వివరించారు. అభివృద్ధిలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఐఎన్టీయూసీ కార్యాలయాన్ని కూడా అడ్డుగా ఉందని తీసివేయడం జరిగిందని, అక్రమ నిర్మాణాలపై కూడా రాజ్ ఠాకూర్ దృష్టిసారించి, పోచమ్మ మైదానంలో ఆయన అనుచరుడికి



కూడా బిల్డింగ్ ఉన్నప్పటికీ అక్రమ కట్టడాలుగా భావించి అధికారులు కూల్చివేశారని అన్నారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎవరికీ, ఎలాంటి అన్యాయం చేయలేదని, ఒకవేళ ఎవరైనా ఇబ్బందులకు గురైతే వారికి న్యాయం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని గుర్తుచేశారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా శివాజీ నగర్ ప్రాంతంలో రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి కోసం తమ షాపులు తొలగించాల్సి వచ్చినప్పటికీ, తమ జీవనాధారాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాకు న్యాయం చేశారని వారు తెలిపారు. తమ షాపులు తొలగించిన వెంటనే ఆర్థిక ఇబ్బందులు రాకుండా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించి మమ్మల్ని ఆదుకున్నారని చెప్పారు. ఒక ఎమ్మెల్యేగా ప్రజలతో ఎన్నుకోబడిన రాజ్ ఠాకూర్ నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నారని, ప్రజాప్రతినిధిగా ఆయన బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారని అనవసరంగా రాజ్ ఠాకూర్‌పై ఆరోపణలు చేయడం కొంతమంది నాయకులు పనిగా పెట్టుకుని మాట్లాడడం సరికాదని అన్నారు. చేతనైతే అభివృద్ధికి సహకరిద్దాం.. అంతేకానీ అభివృద్ధిని అడ్డుకోవాలని చూడడం సరికాదని, పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క వ్యాపారస్తుడికి అండగా నిలుస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు అండగా తాము ఉంటామని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో శివాజీ నగర్ బట్టల వ్యాపార సంఘం అధ్యక్షులు నమని సదయ్య, వంగ దేవేందర్, పి.అంజయ్య, బూర్ల సతీష్, గోలి రంగన్న, ఆడెపు శెంకర్, ఎం.రాజమల్లు, ఎం రమేష్, వంగ నవీన్, గజర్ల అరుణ్, కె సంపత్, టీ.రాజమౌళి, మురళి, రాజమౌళి, సత్యం, ఎం.శ్రీనివాస్, గట్టయ్య, బుక్క దుకాణదారుల అధ్యక్షులు చింతల సదానందం తదితరులతోపాటు ఫ్లవర్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 45వ డివిజన్‌లో ప్రజాసేవకే గుర్తింపు

### - కార్పొరేటర్‌గా పోటీకి డాక్టర్ జంగ మల్లయ్య (మహేష్) సిద్ధం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణం 45వ డివిజన్‌లో జంగ మల్లయ్య అలియాస్ డాక్టర్ మహేష్ గత 40 సంవత్సరాలుగా ప్రజలకు నిరంతర సేవలందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ సమాజ సేవ చేస్తున్నారు. ముఖ్యంగా కరోనా వంటి కష్టకాలంలో డివిజన్ ప్రజలతో కలిసి నిలబడి సేవలు అందించిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే కార్పొరేటర్‌గా పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలతో మమేకమై రోజువారిగా అందుబాటులో ఉంటూ మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని అన్నారు. తనకు అవకాశం ఇస్తే 45వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సారి డివిజన్ ప్రజలు డాక్టర్ జంగ మల్లయ్య (మహేష్)కు అవకాశం ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లన్న పల్లె గ్రామానికి చెందిన భాష ఐలయ్య అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మృతుని కుటుంబాన్ని సర్పంచ్ కలకొండ సరోజన - మధుకర్ రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి అనంతరం వారి కుటుంబానికి తక్షణ సాయం కింద 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండల రాజు, మాజీ సర్పంచ్ బొబ్బల విజయ్ కుమార్ రెడ్డి,వార్డ్ మెంబర్లు మండల ప్రశాంత్, మట్టికే జమున ఐలయ్య, మండల గగన, ఉమ్మెత్తుల లత, గాజుల సదయ్య, గాజుల సతీష్, మండల గట్టయ్య, రవి, కాగిత కొమరయ్య పాల్గొన్నారు.

## కన్నాపూర్‌లో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామంలో శనివారం పశువుల వైద్యుడు డాక్టర్ మాధవ రావు ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 3,650 గొర్రెలు, మేకలకు నివారణ మందులు అందజేశారు. పశు సంపద ఆరోగ్యాన్ని కాపాడడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు, వార్డు సభ్యుడు ఆదితం ఐలయ్య, నూనె శ్రీనివాస్, అనిల్, సిబ్బంది అమీర్ ఖాన్, అజహర్, గ్రామంలోని గొర్రెల పెంపకందారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మందుల పంపిణీని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతులు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

# జీవాల ఆరోగ్యానికి నట్టల నివారణ మందులు వేయాలి...

### - జి ఎం పి ఎస్ పోరట ఫలితమే నట్టల నివారణ మందుల పంపిణీ
### - జి ఎం పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్

**సూర్య తిమ్మాపూర్**



గొర్రెలు,మేకల ఆరోగ్యంగా ఎదగాలంటే నట్టల నివారణ మందులు తప్పకుండా వేయించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీ ఎం పీ యస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ అన్నారు. తిమ్మాపూర్ మండల పరిధిలోని నేదునూర్ గ్రామంలో శనివారం గొర్రెలు మేకలకు మండల పశు వైద్య అధికారులు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ముందుగా నేదునూర్ గ్రామ సర్పంచ్ కనకం లక్ష్మి కొమురయ్య గొర్రెలకు నట్టల నివారణ మందులు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాల్వ సురేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెలు మేకల కు పశు వైద్య అధికారులు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం మంచి పరిణామం అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారులు సంఘం(జీ ఎం పీ యస్)నుండి అనేక పోరాటాల ఫలితంగా మూడు సంవత్సరాల తరువాత ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తుంది అని అన్నారు. జీవాలు ఆరోగ్యంగా ఉండి మంచి మాంసం ఉత్పత్తి జరగాలంటే గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు తప్పకుండా వేయించాలని గొల్ల కురుమలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఉచిత మందులు నన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రా వ్యాప్తంగా గొర్రెలు మేకలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, కనుకం కొమురయ్య, గ్రామ సహకార సంఘం ఉపాధ్యక్షుడు కాల్వ రాజయ్య,డైరెక్టర్‌లు కాల్వ మల్లయ్య, మల్లేత్తుల బాలయ్య, కాల్వ రాజు, సభ్యులు కాల్వ కనుకయ్య, కాల్వ అయిలయ్య, మల్లేత్తుల దమ్మయ్య, కాల్వ కనుకయ్య, కాల్వ శ్రీనివాస్, అవురాగాణి లక్ష్మన్, కాల్వ కుమార్, నేదునూరి ఎల్లయ్య, సిబ్బంది కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యస్.జి.ఎఫ్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



ఈ నెల 28,29వ తేదీలలో తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో నారాయణఖేడ్ జిల్లాలో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-14 (బాల బాలికల) హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఎ.హాస్య పటేల్, ఎ.మోక్షజ్ఞ 8 వ తరగతి, పి.శౌర్యవన్ తేజ్ 7వ తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన అండర్-14 (బాల బాలికల) ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు యస్. రాజు, అమరేందర్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మల్లన్నపల్లి సర్పంచ్

**సూర్య, వీణవంక**

స్థానిక ఎన్నిక తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు పెరిగింది. తాజాగా వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన-మధుకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి,మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేర కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని, హుజురాబాద్‌లో ప్రణవ్ నాయకత్వాన్ని బలపరు స్తున్నామని,గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని జిల్లా మంత్రి పొన్నం, ప్రణవ్‌ను కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాదిరెడ్డి అంజనా దేవి ఔదార్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణం జెడ్ పిహెచ్ఎస్ అంబేద్కర్ నగర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్-I పరీక్షల్లో ప్రతి తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు 1000,500 రూపాయల చొప్పున నగదు బహుమతులు . మొత్తం 7,500 రూపాయలు నగదు రూపేణా విద్యార్థులకు ప్రజా ప్రతినిధి దార్ణం అరుణ, మాదిరెడ్డి అంజనా దేవి లు అందజేశారు.ఈ సందర్భంగా దారుణం అరుణ మాట్లాడుతూ అంజనా దేవి శిష్యురాలినని,విద్యార్థులకు విద్యలో పోటీ తత్వం పెంచడానికి, విద్యా పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఈ బహుమతి ప్రదానం చేయడం చాలా గొప్ప విషయమని, విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగుల రమాదేవి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఒక ఉపాధ్యాయుని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నగదు పురస్కారం ఇవ్వడం ప్రశంసనీయమని వారిలో గుణాత్మకమైన మార్పును ఆశిస్తూ చేసిన ఈ పనిని ప్రశంసిస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు పత్తిపాక శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పొలాస మల్లేశం, ఐత సత్యనారాయణ,బి.మంజుల,ఎస్.రమాదేవి, గూడూరీ రవికుమార్,పరకాల రవీందర్,బాలి గంగా భవాని,సిరిపురం జ్యోతి,తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలే లక్ష్యం...

### - కరీంనగర్ కాంగ్రెస్ నూతన కార్యాచరణ
### - డిసిసి కరీంనగర్అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కరీంనగర్**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీని మరింత పటిష్టం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నగరానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ నగరంలోని 66 డివిజన్లను 6 జోన్లుగా విభజించాలని నిర్ణయించారు.



ప్రతి జోన్ పరిధిలో 11 డివిజన్లు ఉంటాయని, ప్రతి జోన్‌కు ఒక జనరల్ సెక్రటరీతో పాటు ఇద్దరు సెక్రటరీలను నియమించనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో నిజాయితీగా, అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధులు నమ్మిండ్ల శ్రీనివాస్, రుద్ర సంతోష్, గౌస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్‌తో పాటు పలువురు నగర నాయకులు, 66 డివిజన్ల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటా విద్యాసంస్థల్లో ఆధ్యాత్మిక పరిమళం

### - విద్యార్థులకు భగవద్గీతపై ఓరియంటేషన్ తరగతులు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లోని కోట పబ్లిక్ స్కూల్, కోట జూనియర్ కళాశాలల్లో శనివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి, ప్రభుత్వం విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, యాదగిరి శేఖర్ రావు (టీఆర్ఎస్ఎంఏ అధ్యక్షులు) విద్యా సంస్థలను సందర్శించి కోటా కుటుంబానికి తమ ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఓరియంటేషన్ తరగతులు నిర్వహించగా, భగవద్గీతలోని జీవన విలువలు, కర్తవ్యబోధ, క్రమశిక్షణ, నైతికత వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. చిన్న వయస్సు నుంచే ఆధ్యాత్మిక విలువలు అలవర్చుకుంటే విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వంతో ఎదుగుతారని జీయర్ స్వామి పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి



దేవనాథ రామానుజ జీయర్ స్వామి మాట్లాడుతూ, "భగవద్గీత కేవలం గ్రంథం మాత్రమే కాదు, అది జీవన మార్గదర్శిని. గీతలో చెప్పిన కర్మయోగం, భక్తియోగం, జ్ఞానయోగం విద్యార్థుల జీవితాలను సరైన దిశలో నడిపిస్తాయి. చదువుతో పాటు సంస్కారం ఎంతో అవసరం" అని తెలిపారు. ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, కోటా విద్యాసంస్థలు విద్యతో పాటు నైతిక విలువలకు పెద్దపీట వేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దుతాయని అన్నారు. టీఆర్ఎస్ఎంఏ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, ఆధునిక విద్యకు ఆధ్యాత్మికతను జోడిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కోటా విద్యాసంస్థల కృషిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కోట విద్యాసంస్థలు ముందుకు వెళ్తున్నాయని అన్నారు. కోటా విద్యాసంస్థల నిర్వాహకులు అతిథులకు ఘన స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ లు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా కోటా కుటుంబానికి జీయర్ స్వామి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించడంతో కార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో ముగిసింది.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం

**సూర్య కరీంనగర్ టౌన్**



గతంలో ఆచార్యులుగా పనిచేసిన స్వర్గం మల్లేశం తన 75వ వజ్రోత్సవ జన్మదినం సందర్భంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్, కరీంనగర్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు లక్ష రూపాయల విరాళమును అందచేశారు. కరీంనగర్ పద్మశాలి హాస్టల్ కళ్యాణ మంటపంలో వైభవంగా జరిగిన స్వర్గం మల్లేశం 75వ జన్మదినం సందర్భంగా స్వర్గం మల్లేశం శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ సెక్రెటరీ కోల అన్నారెడ్డికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఇంకను ఒక తరగతి గది నిర్మాణం అయ్యే ఖర్చును 7 లక్షల రూపాయల వరకు తాను ఇవ్వగలనని వాగ్దానం చేశారు. గతంలో 1973 సెప్టెంబర్‌లో క్రమశిక్షణకు నిలయం అయిన శ్రీ సరస్వతీ శిశు మందిర్, కరీంనగర్ పాఠశాలలో స్వర్గం మల్లేశం ఉపాధ్యాయునిగా చేరినారు. అదే వారి జీవితానికి బంగారు బాట అయ్యింది. సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో పనిచేస్తున్నప్పుడే సహచర ఉపాధ్యాయుల సహకారంతో 1975 నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ముందడుగు వేసి పట్టు సంపాదించారు. అది ఈ నాటికి స్వర్ణోత్సవమై వారి జీవితంలో ఒక ఉన్నత దశకు తీసుకువచ్చి సమాజంలో వారిని అన్ని రంగాలలో పురోగతిలో ఉంచింది, ఆర్థిక పరిపుష్టిని ఇచ్చింది. అందుకు గాను శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు అభిమానంతో వారు విరాళం ప్రకటించారు. ఇట్టి కార్యక్రమంలో సరస్వతీ శిశు మందిర్ పూర్వ ఉపాధ్యాయులు ముకుందం, హనుమంత రావు, చిరంజీవ చారి, పరశురామ్ జీ, సబ్బని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## భగవతి - ఆర్విన్ ట్రీ పాఠశాలలో "ఫిట్ ఎక్స్ పో - 2025" ఘన ప్రారంభం

**సూర్య కరీంనగర్**



భగవతి – ఆర్విన్ ట్రీ పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న "ఫిట్ ఎక్స్ పో – 2025" క్రీడా వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం గారు ముఖ్య అతిథిగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్ మల్యాల, అడ్వకేట్ సి. వెంకటరమణ రెడ్డి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థుల గౌరవ పరేడ్, సాంస్కృతిక మరియు నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టు కున్నాయి. ముఖ్య అతిథి గౌస్ ఆలం మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. వారి విద్యాభ్యాసం క్రీడల విశేషాల గురించి వివరించారు. పాఠశాల చైర్మన్ బి.రమణ రావు మూడు రోజుల గేమ్స్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం గౌస్ ఆలం విద్యార్థులందరిచే ప్రమాణాన్ని చేయించారు. ఈ ఫిట్ ఎక్స్ పోలో కబడ్డీ, ఖో–ఖో, స్కిప్పింగ్, డాడ్జ్ బాల్ తదితర క్రీడలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పూర్తిస్థాయిలో అందుబాటులోకి క్రీడా మైదానం

**సూర్య తిమ్మాపూర్**



నుస్తులాపూర్ జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలను ఎం.పి.డి.ఓ, గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్ రావు పరిశీలించినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం (గ్రౌండ్)ను సమతలంగా చేసి, క్రీడాకారులకు మరియు పాఠశాల విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే నుస్తులాపూర్ గ్రామ యువత, క్రీడాకారులు వ్యాయామం, అథ్లెటిక్స్ తదితర క్రీడలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ యువత క్రీడలలో ముందుకు సాగేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.

## ఉచిత వైద్య,కంటి శిబిరం ప్రారంభం

**సూర్య కరీంనగర్**



స్థానిక 45వ డివిజన్‌లో ఎండి అజీమ్ ఆధ్వర్యంలో సన్‌రైజ్ హాస్పిటల్, శరత్ మ్యాక్స్ విజన్ హాస్పిటల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య & కంటి శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా. వి. నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణతోనే వ్యక్తిగత పురోగతి, సమాజాభివృద్ధి సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. సమాజహిత కార్యక్రమాలు చేపడుతున్న ఎండి అజీమ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## బోర్ ప్రారంభించిన బీజేపీ నాయకులు

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లోలో విద్యార్థులు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, ఇటీవల స్థానిక బిజెపి నాయకులు సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి బండి సంజయ్ వెంటనే స్పందించి బోర్ వేయించారు. అట్టి బోర్‌కి శనివారం రోజున మోటార్ బిగించి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు కేంద్రమంత్రి బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఆనందం, బిజెపి మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్, నాయకులు గుజ్జ దావా సతీష్, గుండా సిద్దు, మిట్ట వంశీ, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## "అయ్యప్ప" స్వాములకు "అజీజ్"అన్న ప్రసాదం...

- "కుల మతాల"కు ప్రాతికగా నిలిచిన అజీజ్...
- "భిన్నత్వం"లో ఏకత్వం అని నిరూపించిన "అజీజ్"...

**సూర్య రామడుగు**



అన్నదానం పరబ్రహ్మస్వరూపం అనే సాంప్రదాయాన్ని నిరూపిస్తూ కుల మతాలకు అతీతంగా ముస్లిం సోదరుడు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేసి ఆదర్శంగా నిలిచాడు. శనివారం రామడుగు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ సన్నిధిలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేశారు. రామడుగు మండల కేంద్రానికి చెందిన మహ మ్మద్ అజీజ్ ఖాన్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమక్షంలో దాదాపు 40 మంది అయ్యప్ప భక్తులకు దేవుని సన్నిధిలో అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున హాజరై కులమతాలకు అతీతంగా తమ గ్రామంలో ముస్లిం సోదరులు ముందుకు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం ఉన్నట్లు రామడుగు ఉందని నిరూపించాడు అజీజ్. మరి మనం కూడ అజీజ్‌ను అభినందిద్దాం.

# క్షేత్రస్థాయిలో పథకాల అమలు బాధ్యత సర్పంచులదే

## - సర్పంచుల సన్మాన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజలకు, ప్రభుత్వానికి సర్పంచులు వారధిగా పని చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పద్మనగర్ లోగల ఇందిరా గార్డెన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ అనుకూల సర్పంచుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే బాధ్యత సర్పంచులదేనని స్పష్టం చేశారు. ఈ దిశగా పని చేసే సర్పంచులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. సర్పంచులు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సర్కారు బళ్లను తీర్చిదిద్దామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని, ఈ విషయంలో సర్పంచులను ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులకు మరింత బాధ్యత ఎక్కువగా ఉంటుందని, అటు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే కాకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సి ఉంటుందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ పేరిట అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం ద్వారా కేంద్రప్రభుత్వం గాంధీజీ ఆశయాలకు తూట్లు పొడిచిందని మంత్రి పొన్నం విమర్శించారు. గ్రామీణ భారతదేశానికి ఊపిరిలా ఉన్న ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదన్నారు. చరిత్ర చెరిపే వాడు చరిత్రలో నిలవడని ఆయన పేర్కొన్నారు. పేర్ల మార్పుతో మహనీయులను, వారి కుటుంబాలను అవమానపర్చడం కేంద్రానికి తగదని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు నిరసనగా ఈనెల 29న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన నూతన సర్పంచులను కోరారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో 65శాతం మేరకు ప్రజల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికి లభించిందన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కేసీఆర్ పాలనలో గోదావరి నదీజలాల విషయంలో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని, అసెంబ్లీ సమావేశాల వేళ కేసీఆర్ ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, బీఆర్ఎస్ విష ప్రచారాన్ని తిప్పిగొడుతూ ఆ పార్టీ నాయకుల నైజాన్నిబట్టబయలు చేయాలని ఆయన సర్పంచులను కోరారు. ఎమ్మెల్సీ తానిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజాపాలనకు ప్రజలనుంచి ఆమోదం లభించిందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో సర్పంచులదే కీలక పాత్ర అని ఆయన పేర్కొన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను గ్రామాల్లో అమలు చేసే బాధ్యత ముమ్మాటికీ సర్పంచులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలుతో పాటు గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చడంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న పథకాల గురించి సర్పంచులకు వివరించాలన్నారు. ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు చెప్పడమే కాకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, ఆ దిశగా సర్పంచులు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. సభాధ్యక్షుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని కోరారు. ప్రజలు ఎంతో నమ్మకంతో సర్పంచులుగా గెలిపించారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత సర్పంచులపైన ఉందని ఆయన పేర్కొ న్నారు. అందివచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలకు మంచి పనులు చేయడం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు బల్మూరి వెంకట్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, కోడూరి సత్యనారా యణ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ , పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టీఏ మెంబర్లు పడాల రాహుల్, సంగీతం రింకు, పార్టీ నాయకులు రుద్ర సంతోష్, ఊట్కూరి నరేందర్ రెడ్డి, అంజనీ ప్రసాద్ పాల్గొన్నారు.



# ప్రమాదం పొంచి ఉన్న ప్రధాన రహదారి

**- అధికారులకు కానరాదా?.. పాలకులకు పట్టింపు లేదా?.- ఒకవైపు వాహనాలు వస్తే.. ఇంకోవైపు అంతే సంగతులు.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రమాదం కళ్లముందే కనిపిస్తున్నా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగాక పరమార్శకేనా పాలకుల పర్యటనకేనా అంటున్న స్థానికులు. హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి, చిగురుమామిడి పరిధిలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం సమీపంలో, ఒక వైపు అప్పట్లో భారీ వర్ష ప్రభావం వల్ల కోతకు గురై అత్యంత ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారి, సరిగ్గా మూలమలుపు వద్దే దెబ్బతినడంతో వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. ఒక వైపు నుంచి వేగంగా వస్తున్న వాహనాలు, మరోవైపు ఎదురుగా వస్తున్న వాహనాలు ఒకేసారి ఎదురుపడితే ప్రమాదం తప్పదన్న పరిస్థితి నెలకొంది. అయినా సరే, కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, సూచికలు కూడా ఏర్పాటు చేయకపోవడం పట్ల వాహనదారులు, స్థానికులు తీవ్ర అసంతృ ప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో పరిస్థితి మరింత భయానకంగా మారుతుండటం తో, ఎప్పుడెప్పుడు పెద్ద ప్రమాదం జరుగుతుం దోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. “ప్రమాదం జరిగాక పరామర్శకు వచ్చి పరామర్శలు చేయడం తప్ప, ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?” అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ రహదారి గుండా స్కూల్ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటాయి. అయినా సంబంధిత శాఖలు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తక్షణమే రహదారి మరమ్మతులు, భద్రతా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# వ్యవసాయ కూలీలపై తేనెటీగల దాడి

**సూర్య కోనరావుపేట**



వ్యవసాయ పనులు చేస్తుండగా తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడంతో రైతులు తీవ్రంగా గాయపడ్డారు. కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామానికి చెందిన తడకమడ్ల అరవింద్ రెడ్డి తన వ్యవసాయ పొలంలో 20 మంది కూలీలతో కలిసి వరి నాట్లు వేస్తున్నారు. దీంతో ఒక్కసారిగా రైతు అరవింద్ తన తల్లి సత్తవ్వ,కూలీలపై తేనెటీగలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. కొంత మంది కూలీలపై కూడా దాడిచేశాయని అన్నారు. తీవ్రంగా గాయపడ్డ అరవింద్,సత్తవ్వ లను చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

# డ్రోన్ ద్వారా వరి విత్తనం పై ప్రదర్శన

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట, సిర్సపల్లి గ్రామాలలో శనివారం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా వరి విత్తడం పై రైతులకు ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి భూమిరెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం, సేద్య విభాగ శాస్త్రవేత్త జె. విజయ్ లు మాట్లాడుతూ డ్రోన్ ద్వారా నేరుగా వరి విత్తే పద్ధతి పై ప్రొఫెసర్ జయ శంకర్ తెలం గాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ వారు మారుత్ డ్రోన్ కంపెనీ వారి తో కలిసి ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోని 3 జిల్లాలో ప్రయోగ పూర్వకంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం, ఆదిలాబాద్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, పోతిరెడ్డి పేట గ్రామ సర్పంచ్ ఎం. సుమలత, రైతులు ఏం. చంద్ర శేఖర్ రెడ్డి, తిరుపతి, కిరణ్ పాల్గొన్నారు.

# పేదల కోసం ఎనలేని పోరాటాలు చేసిన నాయకుడు బద్దం ఎల్లారెడ్డి.

## - చాడ వెంకటరెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గం,కౌన్సిల్ సమావేశం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిధులుగా జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి,జాతీయ కార్యవర్గ సభ్యులు కలవేణి శంకరన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమ%శీ% కడారి రాములు అధ్యక్షతన నిర్వహించారు. 100సంవత్సరాల సిపిఐ పార్టీ ఉత్సవాలను జనవరి 11న ముస్తాబాద్, సిరిసిల్లలో కార్యక్రమాలు నిర్వహిస్తామని,జనవరి 18న ఖమ్మం పట్టణంలో జాతీయ స్థాయిలో ముగింపు సభ ఉంటుందని ఇట్టి సభకు 40 దేశాల ప్రతినిధులు,5 లక్షల మందితో సభ,15 వేల జన సేవాదల్ కార్యకర్తలతో కావాతు ఉంటుందని అన్నారు .బద్దం ఎల్లారెడ్డి 46వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బద్దం ఎల్లారెడ్డి ఎంపీ,ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యులుగా పేదల కోసం ఎనలేని పోరాటాలు చేశారని,తెలంగాణ రైతంగా సాయుద పోరాటంకు పిలుపునిచ్చి నాయకత్వం వహించారని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై దమన కాండ చేస్తున్నారని, అడవులను,సహజ సంపాదని కార్పొరేట్ లకు అనుకూలంగా దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్,గుంటి వేణు,కె.వి అనసూర్య,పంతం రవి,మీసం లక్ష్మన్, సోమ నాగరాజు,తీపిరెడ్డి తిరుపతి రెడ్డి,మంద అనిల్,పండుగ పోచమల్లు,గాజుల లింగం, వడ్డెపెల్లి లక్ష్మన్,కొంక విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం.

**- సమాజ సేవతోనే విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం - వక్తలు.- ముఖ్య అతిథి జంగ శిరీష వెంకటరమణారెడ్డి.**

**సూర్య చిగురుమామిడి**




చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హుస్నాబాద్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించనున్న శీతాకాల ప్రత్యేక శిబిరం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని కి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పచ్చదనం%–%పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన, మూఢనమ్మకాలు మరియు సామాజిక దురాచారాల నిర్మూలన వంటి కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయస్సుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ ఇందిరాగాంధీ జాతీయ అవార్డు గ్రహీత సుంకోజి మనోహరా చారి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం లక్ష్యాలను వివరించారు. ఎన్ఎస్ఎస్‌లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు కలిగే సామాజిక, వ్యక్తిత్వ వికాస ప్రయోజనాలను తెలియజేశారు. వాలంటీర్లను ఉత్తేజపరచేందుకు వారు ఆలపించిన గానం సభను ఆకట్టుకుంది. కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ "గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొంటూ, గ్రామాభివృద్ధిలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా భాగస్వాములు కావాలని కోరారు. మండల విద్యాధికారి వోజ్జల పావని మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, సేవ ద్వారా మనో వికాసంతో పాటు వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని అన్నారు. గ్రామ వైద్యాధికారిణి నిహారిక గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను వివరించి, వాటిపై అవగాహన కల్పించడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. ఇందిర నైనా దేవి ఏడు రోజులపాటు నిర్వహించనున్న శిబిర కార్యక్రమాల వివరాలను తెలిపారు. వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని గ్రామ ఉపసర్పంచ్ రాజు పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ బాలరాజు వాలంటీర్లతో గ్రామాభివృద్ధి, సమాజ శ్రేయస్సుకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్, మంతెన ప్రియాంక, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 16 లక్షల నిధుల పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్.

**- బాధ్యతలు స్వీకరించిన వారంలోపే కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధులు. హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు.**

**- సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్.**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం కొరటపెల్లి గ్రామంలో శనివారం పలు అభివృద్ధి పనులకు గ్రామసర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ కి 10 లక్షలు వంట గది షెడ్ కి 4 మరుగుదొడ్ల కోసం 2 లక్షలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మొత్తం 16 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన వారంలోపే ఈ నిధులు మంజూరు చేయించడంతో సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ పట్ల గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించి హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతిలకు గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మన్నే విక్రమ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ సుధీర్ కుమార్, దాసరి మానస రవితేజ కలిగేటి శ్రీకాంత్ మేకల మమత మనోహర్, మేకల అభిషేక్, గాదె భూమయ్య, నెల్లి నీలమ్మ శంకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మీడియా అక్రిడిటేషన్‌జీవో 252ను సవరించాలి

**- చిన్నపత్రికలపై జరుగుతున్న కుట్రను అరికట్టాలి**

**- డెస్క్?జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్‌కార్డులు ఇవ్వాలి**

**- జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కొత్తపల్లి**



రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రిడిటేషన్ జీవో ఎం.ఎస్. నెం. 252 (G.O.Ms.No.252) లోని లోపాలను సవరించాలని, గ్రామీణ జర్నలిస్టులకు మరియు చిన్న పత్రికలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, డెస్క్?జర్నలిస్టులకు మీడియా కార్డుల పేరిట జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలని జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి గొడ్డలిపెట్టుగా మారిన జీవో నెం. 252ను సవరించాలని కోరారు. దశాబ్దాలుగా వృత్తినే నమ్ముకుని బతుకుతున్న గ్రామీణ విలేకరులు, చిన్న పత్రికల ప్రతినిధుల పొట్టకొట్టేలా ఉన్న ఈ జీవోలోని నిబంధనలను ఎత్తివేయాలన్నారు. డెస్క్?జర్నలిస్టులు, వర్కింగ్‌జర్నలిస్టులకు వేర్వేరు కార్డులంటూ విభజించు పాలించు విధానాన్ని మానుకోవాలన్నారు. ఆయన వెంట పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ మండలంలో బిజెపి నాయకుల సన్మాన కార్యక్రమం

**సూర్య, వేములవాడ:**




భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేశ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేసి ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికలతో పోలిస్తే రూరల్ లో బిజెపి మరింత బలోపేతం అయిందని ప్రతి గ్రామం నుండి శక్తి వంచన లేకుండా పనిచేసి సర్పంచ్ వార్డ్ మెంబర్లను గెలిపించుకోవడానికి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజులో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించే విధంగా పనిచేయాలని నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు, బొల్లారం సర్పంచ్ సందేసారీ సౌజన్య, మల్లికార్జున్ అర్చనపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి, నమిలిగుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ, వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు, మండల ఇన్చార్జ్ బండ మల్లేశం, గోపి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్చార్జులు నందగిరి రాహుల్ గౌడ్, మందా రాజేందర్, గోపు ప్రవీణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతకుంట గౌతమ్, బూత్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ పాలకవర్గ సభ్యులు.

**- డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం రుద్రారం గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన భీమ యశోద ఉప సర్పంచు బండారి పర్శారాములు వార్డ్ సభ్యులు అనుపురం తిరుపతి భీమ గంగా శనివారం డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం శాలువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధికి ప్రజా సేవకు ఆకర్షితులై నేడు కాంగ్రెస్ పార్టీ లో చేరామని సర్పంచ్ పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాజి సింగిల్విండో చైర్మన్ మురళి కృష్ణ రెడ్డి రాష్ట్ర సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ఉప్పు అంజనిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు మార్కెట్ కమీటి డైరక్టర్ వేణుగోపాల్ నాయకులు భువన్ గౌడ్ రంగు గోపాల్ శ్రీనివాస్ అనుపురం సంజీవ్ భీమ అరున్, విజయ్, సాయి కూమర్, అనిల్, గణేష్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

**- రామడుగు మండల అధ్యక్షులుగా ధ్యావ అనంతరెడ్డి. ప్రధాన కార్యదర్శిగా మేకల మహేశ్వరి..**

**సూర్య రామడుగు**

రామడుగు మండల సర్పంచుల ఫోరం మండల కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. రాముడు మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షునిగా లక్ష్మీపూర్ సర్పంచ్ ద్యావ అనంతరెడ్డి గౌరవ అధ్యక్షులుగా వీర్ల నర్సింగరావు ప్రదాన కార్యదర్శిగా మ్యాకల మహేశ్వరి ఉపాధ్యక్షులుగా గునుకోండ శైలజ యండి మోయిజ్ కార్యదర్శులుగా నునుగొండ అంజలి కదారి రాజేష్ కోశాదికారిగా శనిగరపు అంజన్ కూమార్ కార్యవర్గ సభ్యులుగా కత్తి సమత వేల్పుల మల్లేషం గాదే మదుకర్ రెడ్డి బత్తిని భవాని జాడి శారద బీమ యశోద లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు సర్పంచ్లు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తీర్మాణించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అనంతరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్లది క్రీయశీలక పాత్ర అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన ఎన్నికకు సహకరించిన సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి అల్గి చైర్మన్ ఉప్పుల ఆంజని ప్రసాద్ మాజీ జడ్పిటిసి ఒంటెల మురళీకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాజీ ఎంపీపీ మామిడి తిరుపతి పాల్గోన్నారు.



## ఎలిగేడు లో మొదటి గ్రామసభ

**ఎలిగేడు - సూర్య**

ఎలిగేడు లోని మొదటిసారి గ్రామ సభను నిర్వహించడం జరిగినది. గ్రామ సభలో సర్పంచ్ కప్పల ప్రవీణ్ మాట్లాడుతూ. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సకాలంలో సదుపాయాలు పేద ప్రజలకు అందించాలని దాంతోపాటు కొత్తగా ఏర్పడిన పాలకవర్గం ఎమ్మెల్యే సహాయ సహకార%శీ%తో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలన్నీ అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తారని అదేవిధంగా గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు కల్పిస్తూ తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కాని, అంగన్వాడి సమస్యలు గ్రామంలో లైటింగ్ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముంజం నరేష్, మండల అధికారులు, పంచాయతీ సెక్రెటరీ అంజలి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన మహోన్నత నేత బద్దం ఎల్లారెడ్డి

**- సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన మహోన్నత పోరాట సేనాని, స్వాతంత్ర్య సమరయోధుడు బద్దం ఎల్లారెడ్డి అని సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. బద్దం ఎల్లారెడ్డి 46వ వర్ధంతి సందర్భంగా సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నగరంలోని కోతిరాంపూర్ బైపాస్ రోడ్డులో గల బద్దం ఎల్లారెడ్డి విగ్రహానికి చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబు పాలనకు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రైతాంగ ఉద్యమానికి నాయకత్వం వహించిన గొప్ప విప్లవకారుడు బద్దం ఎల్లారెడ్డి అని అన్నారు. కరీంనగర్ తొలి పార్లమెంట్ సభ్యుడిగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యుడిగా పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా, నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పండుటాకులపై 'పైసా'చికం....!

### - ఆదరించని కొడుకులు అన్నం పెట్టని కోడళ్లు

### - జిల్లాలో ట్రిబ్యునల్, పోలీసు స్టేషన్లలో పెరుగుతున్న వృద్ధుల ఫిర్యాదులు

### - అవగాహన కల్పిస్తున్న ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఉమ్మడి కుటుంబాలు కనుమరుగయ్యాయి. చిన్న కుటుంబాలు కలతలు పెరిగాయి. ఆస్తులు,ఇళ్ల పంపకాలతో పాటు ప్రతి విషయంలో వృద్ధులైన తల్లిదండ్రులను కొడుకులు,కూతుర్లు నిరాదరణకు గురి చేయడం సర్వ సాధారణం అవుతోంది. జిల్లాలో ప్రతి రోజు వయో వృద్ధులు తమను కొడుకులు ఆదరించడం లేదని,కోడళ్లు బుక్కెడు బువ్వ పెట్టడం లేదని ,పైగా ఆస్థులు తమ పేరిట చేయాలని వేధింపులకు గురిచేస్తున్నారని వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్లు అయిన రెవెన్యూ డివిజన్ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. వృద్ధాప్యం అనేది ఇలా సామాజిక సమస్యగా మారడంతో భారత ప్రభుత్వం 2007 లో తీసుకు వచ్చిన తల్లిదండ్రులు,వయోవృద్ధుల పోషణ,సంక్షేమ చట్టం తో బాధిత వృద్ధులకు బహుళ ప్రయోజనాలు అందుతున్నాయి.జిల్లాలో ఈ చట్టం పై తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అనే ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏకైక సంస్థ , జిల్లాలో ఆ సంస్థ వ్యవస్థాపకుడు,ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధులు జిల్లా వ్యాప్తంగా వయో వృద్ధుల సంరక్షణ,పోషణ చట్టం పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తుండం,జిల్లా కేంద్రం లోనే ఆర్డీవో కార్యాలయం ఆవరణలో కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కనికరం లేని కొడుకులు,కోడళ్లకు,వారసులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తుండంతో బాధిత వృద్ధులు అసోసియేషన్ను ఆశ్రయిస్తున్నారు. కౌన్సిలింగ్ కు వినని వారిపై సంబంధించిన రెవెన్యూ డివిజన్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించే ట్రిబ్యునల్ లో ఆదరించని కొడుకులపై ఆ వృద్ధ తల్లిదండ్రుల చేత కేసులు దాఖలు చేయిస్తున్నారు.ప్రతి శనివారం జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్ కేంద్రాల్లో తల్లిదండ్రులను విస్మరిస్తున్న వారిపై ట్రిబ్యునల్ చైర్మన్లు అయిన ఆర్డీవోలు వయోవృద్ధులకు అనుకూలంగా తీర్పులు ఇస్తున్నారు. తీర్పులు పాటించని వారు 6 మాసాల వరకు జైలు శిక్ష,తో పాటు జరిమానాకు గురయ్యే వీలుంది.ఆస్తులు వెనక్కి తీసుకునే విధంగా కలెక్టర్ ఆధ్వర్యంలో నడిచే అప్పిలేట్ ట్రిబ్యునల్ తీర్పులు వయోవృద్ధులకు ఎంతగానో ఉపకరిస్తున్నాయి.

### - ఆస్థి వెనక్కి..సంరక్షణకు తీర్పు

వెల్గటూరు మండలం పాషిగామ గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు తమ కుమారుడు పట్టించుకోవడం లేదని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు. విచారించిన ఆర్డీవో తల్లిదండ్రులనుంచి గిఫ్ట్ డీడ్ చేయించుకున్నఎకరం భూమిని తిరిగి తండ్రి పేరిట పట్టా చేయించాలని,వారికి పోషణ ఖర్చుల కిందప్రతి నెల రూ.6 వేలు ఇవ్వాలని,వైద్య ఖర్చులు భరించాలని వయోవృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం తీర్పు నిచ్చారు. మరో కేసులో తమ పేరిట ఉన్న పది ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక కుమారులు ఇంటి నుంచి వెల్లగొట్టారని సారంగపూర్ మండలానికి చెందిన వృద్ధులైన తల్లిదండ్రులు జగిత్యాల ఆర్డీవోను ఆశ్రయించారు.ఆర్డీవో ఆ కుమారులను పిలిపించి ఆ భూమి రిజిస్ట్రేషన్ ను క్యాన్సిల్ చేసి తల్లిదండ్రులకు తిరిగి వారి పేరిట పట్టా చూస్తామని హెచ్చరించడం తో దారికొచ్చారు.

### - పోలీసులకూ ఫిర్యాదు

జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన బొల్లే భూమయ్య దంపతులకు ఇద్దరు కొడుకులు కాగా చిన్న కొడుకు చనిపోయాడు. 6 ఎకరాల భూమి కూడా పెద్ద కొడుకు ,కోడలు తీసుకుని బుక్కెడు బువ్వ కూడా పెట్టడం లేదని వృద్ధ దంపతులు జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. స్మశానవాటికలో వదిలేశారు. జగిత్యాల పట్టణములో వృద్ధురాలిని వృద్ధాప్య పింఛన్ డబ్బులు ఇవ్వడం లేదని 4 కొడుకులు శ్మశానం లో వదిలేశారు.సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆర్డీవోకు ఫిర్యాదు చేయడం తో ఆర్డీవో మధుసూదన్ పోలీసులను పంపి ఆ కొడుకులను పిలిపించి కౌన్సెలింగ్ చేసి హెచ్చరించడంతో అ తల్లిని తీసుకెళ్లారు.

### - అర్ధరాత్రి తల్లిదండ్రులను గెంటేశారు

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కంచెటి నారాయణ,నర్సమ్మ అనే దంపతులను వారి కొడుకులు 25 నవంబర్ 2025 న అర్ధరాత్రి ఇంటిలో నుంచి గెంటి వేశారు.సదరు వృద్ధులు సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించగా ఆయన ఆ రాత్రి తన ఇంటిలో ఆశ్రయమిచ్చి ,భోజనం,వసతి సౌకర్యం కల్పించారు. ఉదయమే ఆ కొడుకులు ఉన్న ఇంటికి అసోసియేషన్ ప్రతినిధులతో వెళ్లి ఆ కొడుకులకు,కొడళ్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.వారు స్పందించి ఆ వృద్ధ తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పి తమ ఇండ్లలొనే ఉంచుకుంటు పోషిస్తామని ఒప్పంద పత్రం రాసిచ్చారు.

### - కనికరం లేని కారుణ్య నియామక ఉద్యోగులు

జిల్లాకు చెంది వివిధ జిల్లాల్లో కారుణ్య నియామక పథకం కింద ఉద్యోగం చేస్తున్న తండ్రి చనిపోయిన పరిస్థితిలో ఉద్యోగం పొందిన జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్లకు చెందిన వారు తమ తల్లుల పోషణ విస్మరించారు.సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఫిర్యాదుతో అధికారులు హెచ్చరిస్తే గాని వారి తీరు మారలేదు. జిల్లాలో 2025 లో ట్రిబ్యునల్ కు అందిన వృద్ధుల ఫిర్యాదులు. జగిత్యాల జిల్లాలో వచ్చినవి 189. .పరిష్కారం 168 విచారణ దశ 21

## ఆ వృద్ధులకు ఆసరాగా ఉంటున్నాము

**- హరి అశోక్ కుమార్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు.**



నిరాదరణకు గురైన వయో వృద్ధులైన తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటూ,వారి పిల్లలకు కౌన్సెలింగ్ ఇస్తూ పరిష్కరిస్తున్నాం. వినని వారితో ట్రిబ్యునల్ అధికారులకు కేసులు దాఖలు చేస్తూ ఆ వృద్దులకు న్యాయం కోసం పాటుపడుతున్నాం.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వయోవృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తు రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారు. వృద్ధుల కేసుల్లో పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహా రావు ఆధ్వర్యంలో చేసిన వినతిపై మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా,జగిత్యాల జిల్లా కేంద్రంలో వృద్ధులకోసం డే కేర్ సెంటర్ ఏర్పాటు అవుతోంది.కోటి రూపాయల వ్యయంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం సంక్రాంతికి ప్రారంభించడానికి సిద్ధం అవుతోంది. వృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్రంలో వయో వృద్ధుల కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వంను కోరుతున్నాం.

# 252 జీఓ సవరించాలని కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

### - 252జీఓ అమలుతో 10 వేల మందికి ముప్పు - టీయుడబ్ల్యూజే హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్

**సూర్య జగిత్యాల అర్బన్**



నూతన అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 252 జీవో కొన్ని నిబంధనలతో రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లను కోల్పోయే ప్రమాదం ఏర్పడనుందని టీయుడబ్ల్యూజే హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 252 జీవో తక్షణమే సవరణ చేయాలని కోరుతూ శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ధర్నా చేశారు. ఈ ప్రజాస్వామ్య విలువలు, పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తూ ప్రభుత్వం నూతన అక్రిడేషన్ల కోసం జీవో జారీ చేయడం అభినందనీయమైన అంశమే అయినప్పటికీ, ఇందులోని కొన్ని నిబంధనలు జర్నలిస్టుల జీవనోపాధికి తీవ్ర ముప్పుగా మారాయని వారు పేర్కొన్నారు.గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం పెద్ద పత్రికలకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 మంది కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేయగా, నూతన జీవో నం.252లో ఈ సంఖ్యను వరుసగా 12, 12, 3కి తగ్గించడం వల్ల అనేక మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోల్పోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇదే విధంగా జిల్లా స్థాయిలోనూ కోతలు విధించారని విమర్శించారు.జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ మాట్లాడుతూ మీడియం పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కూడా గణనీయమైన తగ్గింపు విధించడమే కాకుండా, గతంలో కేబుల్ ఛానళ్లకు రాష్ట్ర స్థాయిలో ఐ %డ% పి ఆర్ ద్వారా ఇచ్చే 12 అక్రిడిటేషన్లను పూర్తిగా రద్దు చేయడం ఆందోళనకరమన్నారు. జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ మాట్లాడుతూ గతంలో ప్రసారాలు జరుగుతున్న కేబుల్ చానల్ కు ప్రతి జిల్లాకు నాలుగు అక్రిడిటేషన్లు మంజూరు చేయగా, ఇప్పుడు ఒక్క జిల్లాకు కేవలం రెండు మాత్రమే ఇవ్వడం వల్ల జర్నలిస్టులపై తీవ్ర ప్రభావం పడనుందని తెలిపారు. నేషనల్ కౌన్సిల్ మెంబర్ సిరిసిల్ల శ్రీనివాస్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇంతకుముందు నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్లు ఇచ్చేవారని, నూతన జీవోలో ఆ విధానాన్ని పూర్తిగా తొలగించడం అన్యాయమని విమర్శించారు. అలాగే ఒక లక్ష జనాభా ఉన్న మండలానికి ఒక అక్రిడిటేషన్, అంతకంటే ఎక్కువ జనాభా ఉంటే రెండో అక్రిడిటేషన్ ఇచ్చే విధానాన్ని కూడా రద్దు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ 'మీడియా కార్డు' పేరిట విభజన తీసుకురా వడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసం తృప్తికి దారితీస్తోందని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ ప్రతిష్ఠకు కూడా భంగం కలిగించే అవకాశ ముందని అభిప్రాయ పడ్డారు.15 వేల కంటే తక్కువ సర్క్యులేషన్ ఉన్న చిన్న పత్రికలకు కూడా ఈ జీవో ద్వారా అన్యాయం జరుగుతోందని, గత ంలో నియోజక వర్గ స్థాయిలో ఇచ్చే అక్రిడిటేషన్లు పూర్తిగా తొలగించడం వల్ల అనేక మంది జర్నలిస్టులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టులు అన్న తేడా లేకుండా అందరినీ అక్రిడిటెడ్ జర్నలిస్టులుగా గుర్తిస్తూ, జర్నలిస్టుల హక్కులు, గౌరవం, ఉపాధిని పరిరక్షించేలా జీవో నం.252లో తగిన సవరణలు చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. గంగాధర్, కోరుకంటి విజయ్,కోశాధికారులు కటుకం రాజేశ్, గోపిగౌడ్ , ఎండీ సాజిద్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేశం, శివకుమార్, పుల్లా శ్రీనివాస్, నవీన్, హరీష్,రత్నాకర్, కటుకం గణేష్, ప్రభాకర్, సంతోష్,ముకేశ్,జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయంగా రజకులు ఎదగాలి, ముందుకు వెళ్లాలి

**- ఇటీవల ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులకు సన్మానం - పెద్దపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాజకీయంగా రజకులు చైతన్యవంతులై ముందుకు వెళ్లాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య అన్నారు. శనివారం ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో రజక సంఘం నాయకులు వార్డు సభ్యులుగా గెలిచిన వారికి రామగిరి మండల రజక సంఘం అధ్యక్షులు ధర్మల రాజయ్య ఆధ్వర్యంలో రామగిరి మండల కేంద్రంలోని ఏఐటీయూసీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ, ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ సిస్టం ద్వారా ఈ రోజు మా రజక కుల బాంధవులైనటువంటి మాదాసి శ్రీనివాస్, బేగంపేట వార్డ్ మెంబర్గా, అదే విధంగా పున్నం మనితేజ రత్నాపూర్ వార్డ్ మెంబర్గా, అదే విధంగా నాగేపల్లి



వార్డ్ మెంబర్గా మైలారం అనిల్, అలాగే రాజబాబు అనే మిత్రుడు ముత్తారం మండలం పోతారం గ్రామానికి మెంబర్గా, గెలవడం పట్ల రజక కుల బంధువులందరికీ సంతోషమని, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయా గ్రామాల వార్డులలో రజకులను గుర్తించి వార్డ్ మెంబర్లుగా ఎన్నుకున్నందుకు ఆ గ్రామాల ప్రజలకు రామగిరి మండల రజక సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా వార్డ్ మెంబర్లుగా ఎన్నికైన మా రజక కుల బాంధవులు వచ్చే ఐదు సంవత్సరాలలో గ్రామాలకు మంచి పనులు చేస్తూ, పేరు ప్రఖ్యాతులు గడించి మరింత ఉన్నతంగా ఎదిగి రాజకీయాలలో సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా, ప్రజల మన్ననలు పొంది ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. అనంతరం వార్డు సభ్యులను శాలువాలు పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు పున్నం సమ్మయ్య, రామగిరి మండల సలహాదారు కొలిపాక ఐలయ్య, సిఎస్సి ఉపాధ్యక్షులు చెలికట్ల మల్లేష్, రత్నాపూర్ గ్రామ రజక అధ్యక్షులు ధర్మల సంజీవ్ కుమార్, నాయకులు ధర్మల శంకర్, నల్లూరి లింగయ్య, ఏదుల సదయ్య,దురిశెట్టి రవీందర్, ధర్మల చిన్న భూమయ్య, ముస్కె రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

---

**ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో**

# మిరపలో ఆశించు పురుగులు, తెగుళ్లు తీసుకోవలసిన జాగ్రత్తలు

**- ఉద్యాన శాస్త్రవేత్త డా. బీమిశెట్టి భాస్కరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరపలో ఆశించు పురుగులు, తెగుళ్లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రత్నాపూర్ రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రము ఉద్యాన శాస్త్రవేత్త డా. బీమిశెట్టి భాస్కరరావు వివరించారు. నల్ల తామర పురుగులు పూతకు ఆశించును, నివారణకు నీలం రంగు జిగురు అట్టలు ఎకరానికి 20 చొప్పున అమర్చుకోవాలి. 5 గ్రాముల బవేరియా బాసియానా లేదా 0.9 మిల్లీమీటర్ల స్పైనటోరియం మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. 2.పొగాకు లద్దె పురుగు నివారణకు 0.75 మిల్లీలీటర్ల నోవాల్యురాన్ లేదా 0.25 మిల్లీలీటర్ల



స్పైనోసాడ్ లేదా 0.2 మిల్లీలీటర్ల ఫ్లూ బెండమైడ్ లేదా 0.3 మిల్లీలీటర్ల క్లోరంట్రానిలిపోల్ మందులు లీటరు నీటి కలిపి పిచికారి చేయాలి 3. పూత పురుగు నివారణకు 1.6 మిల్లి లీటర్ల కార్బో సల్ఫర్ మందును 5 మిల్లీలీటర్ల 1500 ppm వేప నూనెతో పాటు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. 4. కాయ తొలిచే పురుగు నివారణకు 0.5 మిల్లీలీటర్ల ఫ్లూబెండమైడ్ తయోక్లోపిడ్ లేదా 1.2 మిల్లీలీటర్ల ఇమామెక్టిన్ బెంజోయేట్ ం పిప్రోనిల్ మందును లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి. 5. తామర పురుగుల నివారణకు ఎకరానికి 8–10 నీలం, పసుపు మరియు ఎరుపు రంగు జిగురు అట్టలను అమర్చాలి. దానితోపాటు 2 మిల్లీలీటర్ల తయోక్లోపిడ్ లేదా 2 మిల్లీలీటర్ల క్లోరోఫిన్ ఫైర్ లేదా 2.5 మిల్లీలీటర్ల టోల్ఫెన్ ఫైరాట్ లేదా 1.2 గ్రాముల డై పెంతురాన్ ముందును 5 మిల్లీలీటర్ల 1500 పిపిఎం వేప నూనెతో పాటు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని ఆయన తెలిపారు.

---

## గొర్రెలు, మేకలకు నట్టల మందు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను అధికారులు పంపిణీ చేశారు. గొర్రెల మేకల కాపరులు తప్పనిసరి తమ పశువులకు నటల మందును వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ గండు సురేష్, సర్పంచ్ రేకుల జ్యోతి రఘు, ఉప సర్పంచ్ మేడి అశోక్ గౌడ్, వార్డు సభ్యులు గుడ్ల సంపత్, చిక్కుల వంశీ, వెటర్నరీ సిబ్బంది చిలువేరి రమేష్,యాదవులు, గ్రామస్తులు నోముల పోషాలు, గొడుగు శ్రీను,నరేష్, సంపత్, కొండయ్య, రాకేష్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో శనివారం ఉట్ల సతీష్ మృతి చెందగా వారి అంతిమ యాత్రలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సంతాపం వెలబుచ్చారు.

## పదోన్నతి పొందిన తాహాసిల్దార్‌ను సన్మానించిన సర్పంచ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు ఇటీవల ఆర్డిఓగా పదోన్నతి పొందిన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి సర్పంచ్ తులా మనోహర్ రావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తులా మనోహర్ రావు మాట్లాడుతూ ప్రజావాణి రెండవ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ప్రశంస పత్రం అందుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రజావాణి కార్యక్రమం అమలులో మంచి పనితీరు కనబరిచి రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం తాహసిల్దార్ పని తీరుకు అద్దం పడుతుందన్నారు. ఆర్డీవోగా పదోన్నతి పొంది భవిష్యత్తులో మరింత మెరుగైన పనితీరుతో పెద్దపల్లి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.

## సెంటినరీ కాలనీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ జోన్–1 లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని పన్నూరు మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, ఉప సర్పంచ్ కే మల్లేశ్వరి పాండు, మాజీ ఎంపీటీసీ బీ. చందు కోరారు. ఈ మేరకు ఆర్జీ–3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావుకు వినతిపత్రం అందించారు. ఈ ప్రాంతంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని సింగరేణి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి త్రాగునీరు అందించాలని వారు కోరారు.

## షూటింగ్ బాల్ పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థి

**- విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో**

**సూర్య ఎలిగేడు**



మండలం లోని సుల్తాన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.అరవింద్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలో పాల్గొని సత్తా చాటాడు. ఈనెల 29 నుండి జనవరి 1,2026 వరకు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని జరగబోయే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ అసోసియేషన్ పోటీలకు ఎంపికైనట్టు ఎం ఈ వో అనసూరి నరేంద్ర చారి తెలిపాడు. శనివారం అరవింద్ ను అభినందించారు. ఎంఈఓ మాట్లాడుతూ జాతీయ స్థాయికి ఎంపికైనా అరవింద్ కు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ పిఈటి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 జీఎం ను సన్మానించిన టీబిజీకేఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఓసీపీ–1 సైట్ ఆఫీసులో టీబిజీకేఎస్ పిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈనెల రిటర్మెంట్ అవుతున్న ఆర్జీ–3ఏరియా జీఎం నరేంద్ర సుధాకర్ రావు, శ్రీమతి అలివేణి సుధాకర్ రావు ను శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్జీ–3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి,సెంట్రల్ కమిటీ నాయకులు శ్రీకాంత్ రావు,అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు సైండ్ల సత్యనారాయణ, చెలిమేలా శ్రీనివాస్, డివిజన్ నాయకులు అల్లం తిరుపతి,తోగతి ప్రవీణ్, నల్ల అశోక్,ఇంచార్జిలు దుర్కి తిరుపతి, రవీందర్, వేణుగోపాల్ రెడ్డి, వేగోళం రవీందర్, శ్రీకాంత్, కుంట సత్యం పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన శ్రీనివాసుకు ఆర్థిక సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కల్వచర్ల గ్రామానికి చెందిన మెడగొని శ్రీనివాస్ గత ఐదు నెలల క్రితం ప్రమాదానికి గురి కావడం జరిగింది. వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా తోడుంటానని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి హామీ ఇవ్వడం జరిగింది. ఆయన ఆధ్వర్యంలో సైండ్ల నారాయణ, వారి కుమారుల సహకారంతో నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, కూడిది వేణు, రోడ్డ విజయ్, జాపతి శేఖర్, సైండ్ల సత్యనారాయణ, రాపెల్లి రామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన కమాన్‌పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, నమస్తే తెలంగాణ రిపోర్టర్ బండ సాయి శంకర్ ఇటీవల ప్రమాదానికి గురై కాలు ఫ్యాక్చర్ కావడంతో చికిత్స పొందారు. అనంతరం ఇంటికి చేరుకున్న ఆయనను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా బండ సాయి శంకర్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న పుట్ట మధూకర్, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకుని, మనోధైర్యం కోల్పోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొంటూ, ఇలాంటి సమయంలో అండగా నిలవడం బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

# వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ యువతే పార్టీకి ప్రాణం, భవిష్యత్తు అని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి యువకుడు క్రమశిక్షణతో, ఐక్యతతో పనిచేస్తూ గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు యూత్ కాంగ్రెస్‌ను మరింత బలంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త తప్పనిసరిగా యాప్ ను ఉపయోగించి మనం చేస్తున్న కార్యక్రమాలన్నీ, ఈ యాప్ లో చేర్చాలని, కార్యక్రమాల ప్రచారం, పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రానున్న రోజుల్లో మండలాలు, గ్రామాలు, బూత్ స్థాయిలో యూత్ కాంగ్రెస్ కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు



చేసి నియోజకవర్గాన్ని పూర్తిగా ఫిల్ చేసి కష్టపడే ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు పదవులు ఇస్తానని మాట ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై యూత్ కాంగ్రెస్ ముందుండి పోరాడాలని, ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పార్టీ నాయకత్వానికి చేరవేయాలని అన్నారు. వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ, ఆయన మార్గదర్శకత్వంలో యూత్ కాంగ్రెస్ శక్తివంతమైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రానున్న రాజకీయ కార్యాచరణలో యువత సైన్యంలా ముందుకు సాగి పార్టీని విజయపథంలో నడిపించాలని ఆయన ఉత్సాహభరితంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్, చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతపురి బాలు రెడ్డి, జనరల్ సెక్రెటరీ మురళి, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు, కశవర్తి వంశీ, జనరల్ సెక్రెటరీ ఎన్నారం సాగర్, ఉమ్మడి మేడిపల్లి, బీమారం అధ్యక్షుడు ఉమ్మడి రవి, కొండపేట అధ్యక్షుడు బండి ప్రభాకర్, వేములవాడ అర్బన్ అధ్యక్షుడు చెట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, కోఆర్డినేటర్స్ అరుణ్,నవీన్, రాజేందర్, కొమురయ్య,నూతనంగా యూత్ కాంగ్రెస్ నుంచి ఉప సర్పంచ్ అయినటువంటి ప్రవీణ్ రెడ్డి, పల్లవి సాక్, జీవన్ రెడ్డి, వార్డు సభ్యులు, ఎదురుగట్ల అజయ్, గోపి గౌడ్, రాజు,అలాగే యూత్ కాంగ్రెస్ మండలలా నాయకులు పసుల ప్రణయ్, పెంట శ్రీకాంత్, హరీష్, శ్రీను, శశి, అశోక్, సమర్పన్, ఎబినేచర్, రాజు, ఇర్ఫాన్ షేక్, అక్కి సునీల్, నవీన్, వినయ్, దినేష్, దిలీప్, సన్నీ, దినేష్ గౌడ్, తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణికి వ్యతిరేకంగా రాస్తారోకో హక్కుల కోసం పోరాటం తప్పదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బుధవారం పేట శివారు 8వ వార్డులో ఇండ్లకు నెంబర్ వేసేందుకు వచ్చిన సింగరేణి అధికారులు, రెవెన్యూ అధికారులను శనివారం గ్రామస్తులు అడ్డుకున్నారు. కొంతమంది ప్రజలను మభ్యపెట్టి విభజించి ఇండ్లకు నెంబర్లువేస్తున్న అధికారులను అడ్డుకున్నారు. పోలీసు బందోబస్తుతో దౌర్జన్యంగా నెంబర్లు వేసినందుకు గత మూడు, నాలుగు రోజుల నుండి బుధవారం పేట ప్రజలకు తెలియజేయకుండానే దొంగ చాటున నంబర్లు వేస్తున్న అధికారులపై పోలీసులపై కన్నెర్ర చేసారు. నడిరోడ్డు మీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. బుధవారం పేట ఎనిమిదో వార్డ్ ప్రజలమైన మేము మా ప్రాణాలైనా అర్పిస్తాం. కొంతమంది స్వార్థం కొరకు సింగరేణికి తొత్తులుగా మారి మమ్ములను మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రయత్నంలో ఉన్న నాయకులకు ప్రజల మధ్యలో తగిన రీతిలో బుద్ధి చెప్పుదామని స్వచ్ఛందంగా గ్రామస్తులే పాల్గొని నిరసన తెలిపారు. మా పోరాటానికి బుధవారం పేట అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరుతున్నాం. బుధవారం పేట శివార్ గ్రామ ప్రజలందరు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## సుల్తాన్ పూర్ లో గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ

**సూర్య, ఎలిగేడు**



ఎలిగేడు మండల సుల్తాన్ పూర్ లో లో శనివారం గ్రామ సర్పంచ్ కవ్వం పల్లి బాపయ్య గారి ఆధ్వర్యంలో 100 జీవాలకు, 1850 గొర్లు, మేకలకు నట్టల నివారణ మందులు తాగిపించినట్లు పశువైద్యాధికారిని ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 31వరకు అన్ని గ్రామాలలో నటల నివారణ మందులు జీవాలకు వేయడం జరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని రైతుల ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రమేష్ రావు, రవీందర్ రావు, కోటేశ్వరరావు, ప్రకాష్, హనుమంతు, గొర్రె కాపరులు, గ్రామ వార్డు సభ్యులు గోపాలమిత్ర సమ్మయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు సేవలు మరవలేనివి

**-ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఓసీపీ-1 ఉపరితల గని ఆవరణ ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకర రావు లను ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ఓసీపి-1 ఉపరితల గని సింగరేణి లోనే మొట్ట మొదటి ఉపరితల గని అని, ఉద్యోగులందరూ మంచి క్రమ శిక్షణ, మంచి నైపుణ్యం కలిగిన వారని, అందరు కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని అన్నారు. నాకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు దుగ్యాల తిరుపతి రావు, గడ్డం తిరుపతి, అధికారుల సంఘం ప్రతినిధి బి. మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, ఇంచార్జ్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కల్వచర్ల ఆలయాల కమిటీ సర్పంచ్ అధ్యక్షతన ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



మండలంలోని కల్వచర్ల గ్రామాలయం కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. కల్వచర్ల పాలకమండలి ఆధ్వర్యంలోఈ కమిటీ ఎన్నిక జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ గా రేండ్ల.కుమారస్వామి,ఉపాధ్యక్షులుగా ఓడితేల శ్రీనివాస్, బర్ల సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా రేండ్ల వెంకటనారాయణ. బర్ల సత్తయ్య, కోశాఅధికారిగా కొట్టే వేణును సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ కమిటీలో సలహాదారులు బొల్లవరం భాస్కరరావు, గౌరవ అధ్యక్షులు బూస కనకయ్య లను నియమించారు.

## నట్టల ప్రభావంతో జీవాలకు అనారోగ్యం

**- నట్టల నివారణతో పశుసంపదకు భద్రత**

**-మీసాన్ పల్లిలో ప్రత్యేక కార్యక్రమం**

**- సర్పంచ్ మైసయ్యతో కలిసి నట్టల మందు వేసిన డా. అర్చన రెడ్డి**

**సూర్యఎల్లారెడ్డి**



మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా వేయాలని ఎల్లారెడ్డి మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అర్చన రెడ్డి రైతులకు సూచించారు. నట్టల ప్రభావంతో జీవాల ఆరోగ్యం దెబ్బతిని ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎల్లారెడ్డి మండలం మీసాన్ పల్లి, శివపూర్, రత్నాపూర్,తిమ్మారెడ్డి,తిమ్మారెడ్డి తాండ,గ్రామంలో నట్టల మందు లు, గొర్రెలకు,1109,మేకలకు,203 మొత్తం మేకలకు,గొర్రెలకు,20 మంది రైతులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మైసయ్యతో కలిసి డాక్టర్ అర్చన రెడ్డి మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. పశు వైద్యురాలు డా. అర్చన రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభమైన నట్టల నివారణ కార్యక్రమం 10 రోజులపాటు కొనసాగుతుందని, మండలంలోని వివిధ గ్రామాలలో నట్టల మందు పంపిణీ చేస్తూ వస్తున్నామని తెలిపారు. శుక్రవారం నాటికి ఈ కార్యక్రమం 5వ రోజుకు చేరుకోగా, మీసాన్ పల్లి గ్రామంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. నట్టల నివారణ ద్వారా జీవాలు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా రైతులకు కలిగే ఆర్థిక నష్టం గణనీయంగా తగ్గుతుందని, పశుపోషణలో ఉత్పత్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవాలను రక్షించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిక్కనూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్,చాకలి, సాయిలు, శివ్వపూర్, సర్పంచ్,పల్లె నాగరాజు సర్పంచ్ మద్దూరి బాగయ్య, పశుసంవర్ధక శాఖ సిబ్బంది సాయి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ , సాయిలు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## టీఎస్‌యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

**సూర్య మల్లాపూర్**





టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బబ్బూరి రాజేంధర్, ప్రదాన కార్యదర్శిగా ఉత్కం నిరంజన్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సుధాకర్, అరుణ, కృష్ణవేణి, కోశాధికారి గణేష్, కార్యదర్శులు రాజమల్లేష్, శంకర్, సౌజన్య, సౌజన్య, శ్యామల, ఆడిట్ కన్వీనర్ రాజు, వివిటీటి కన్వీనర్ జగన్ మోహన్, ఎఫ్ డబ్ల్యుఎఫ్ కన్వీనర్ శ్రీనివాస్ మహిళా కన్వీనర్ ప్రవళిక, కో-కన్వీనర్ గా దివ్య ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా వేముల శ్రీనివాస్, పరిశీలకులుగా శ్యామ్ సుందర్ లు వున్నారు.

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా భూపెల్లి జ్యోతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ ఆది వరహాస్వామి దేవాలయం మాజీ డైరెక్టర్ , పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం దాసరి పల్లె ప్రాంతానికి చెందిన భూపెల్లి జ్యోతిని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వి. ఎస్. ఎస్.ఎస్) పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించినట్లు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు. తనను జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు గాను, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి శ్రీధర్ కు, పలు జిల్లాల అధ్యక్షులకు ఆర్గనైజర్లకు కృతజ్ఞతలు ఆమె తెలిపారు. సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు వెళుతూ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుకు వెళుతూ సేవ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. భూపెల్లి జ్యోతి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్జీ-3 జీఎం కు ఏఐటీయూసీ గణ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావును శనివారం ఓసీపీ-1 ప్రాజెక్టు లో ఐటీయూసీ నాయకులు గణంగా సన్మానించారు. ఈనెల 31వ తేదీన ఆయన పదవి విరమణ పొందుతున్నారు. యూనియన్ ఫిట్ సెక్రెటరీ దుగ్యాల తిరుపతిరావు (డిటిరావు) ఆధ్వర్యంలో పూలమాలలతో సన్మానించి, శాలువా లు కప్పారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ నాయకులు కే.వి.ఎన్. రెడ్డి, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట గోశాలకు వసతుల కల్పనకు కృషి చేస్తా.

**- సర్పంచ్. మామిడి రాజు. - శ్రీ కృష్ణ గోశాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రా. పం.పాలక వర్గానికి సన్మానం.**

**సూర్య. ఇల్లంతకుంట.**

మండల కేంద్రమైన ఇల్లంతకుంట శ్రీ కృష్ణ గోశాల చారిటబుల్ ట్రస్ట్ కు అన్నీ రకాల వసతుల కృషి చేస్తానని సర్పంచ్ మామిడి రాజు అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ నూతన పాలక వర్గానికి ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ నూతన సర్పంచుగా ఎన్నికయిన మామిడి రాజు,ఉపసర్పంచ్ మూగ నాగరాజు శర్మ, వార్డ్ సభ్యులను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ ట్రస్ట్ ఉపాధ్యక్షుడి నయిన నాకు ముప్పయి మూడు దేవతలకు నిలయమయిన గోమాత ల సమక్షములో సన్మానం చేయడం అదృష్ట భాగ్యమన్నారు. గోశాలకు అన్ని రకాల సహాయ సహకారాలు



అందజేస్తామని పేర్కొన్నారు.ఉప సర్పంచ్ నాగరాజు శర్మ మాట్లాడుతూ సృష్టిలో ముగ్గురు మాతలు ముఖ్యమని ,వారి గొప్పదనం చాలా ఉందని అందులో భూమాత,గోమాత, మనకు జన్మనిచ్చిన తల్లి వీరు లేనిది సృష్టి లేదన్నారు. ట్రస్ట్ ఛైర్మెన్ హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ గోసేవ భాగ్యం లభించడం పూర్వజన్మ సుకృతమని గోమాత సేవ చాలా శ్రేష్టమని ,పర్యావరణ సమతుల్యత ను కాపాడటంలో గోవుల పాత్ర ఆమోఘమన్నారు.పూర్వీకులు మనకు అందించిన గోవుల ద్వారా సేంద్రీయపద్దతిలో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.మాజీ సర్పంచ్ కూనబోయిన బాలరాజు మాట్లాడుతూ గోవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు నార్ల రాంకిషన్, బోనగిరి రాము,నారెడ్డి,కిశోర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,కేసరి కనకయ్య,చిట్టి ప్రదీప్ రెడ్డి మంద చక్రధర్ రెడ్డి,వార్డ్ సభ్యులు రేగుల కార్తీక్, సుమన్, మామిడి శ్రీను,దీపిక రవితేజ,దయ్యాల శ్రీలత మహేష్,ప్రమీల వెంకన్న,మామిడి సుశీల, చేరాల వంశీ,అంతం శ్రీకాంత్ గో సేవకులు మల్లేశం కట్ట ఎల్లారెడ్డి,రాజస్థాన్ గణేష్,బత్తినిఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన చెల్మెడ

**సూర్య మేడిపల్లి**



మండలంలోని పోరుమళ్ళ గ్రామంలో బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకంటి ప్రమోదరావు తండ్రి కృష్ణారావు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, అదే గ్రామంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త చొప్పరి రాజు తల్లి రాజగంగు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని శనివారం రోజు బి ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మాడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట గ్రామ శాఖ ప్రెసిడెంట్ నారాయణ గౌడ్, ఏలేటి తిరుపతిరెడ్డి, ఎండి అజీముద్దీన్, చిట్యాల రాజేందర్, జలంధర్ గౌడ్, ముద్ర కోలశ్యామ్, తాంద్ర మధు, సోమనపల్లి అరవింద్, బొప్పారపు రాములు, మాడపల్లి మల్లేష్, చొప్పరి నవీన్, బొమ్మల నరేష్, బేతి రాజేందర్ లు ఉన్నారు. అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా సర్పంచ్ గా గెలుపొందిన మకిలి దాసును అభినందించారు.



## కందికట్కూరు లో గొర్రెలకు నట్టల మందు పంపిణీ.



**సూర్య. ఇల్లంతకుంట**

మండలం లోని కందికట్కూర్ గ్రామంలో గొల్ల, కురుమ గొర్రెల పెంపకదారులకు చెందిన గొర్రెలకు నట్టల నివారణ మందుల సర్పంచ్ చింతలపెల్లి విజయమ్మ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.చింతలపెల్లి విజయమ్మ , కుమారుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు రావు లు కలిసి గొర్లకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే పెంపకదారుల జీవన భద్రత బలపడుతుందని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమని, ఇటువంటి కార్యక్రమాలు పెంపకదారులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి పూర్ణ చంద్రిక, ఉప సర్పంచ్ దొమ్మటి అజయ్ వార్డు సభ్యులు రాగళ్ల శ్రీనివాస్ భూమల్ల ప్రశాంత్ చదవాల శ్రీధర్ దొమ్మటి శ్రీనివాస్ రాగళ్ల అనిల్ నృత అశోక్ ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల కాపగదారులు నక్క వెంటికి,భూమల్ల పోచయ్య, ఎగుల్ల బాలయ్య,మల్లేష్, తూటి పరశురాములు, నక్క పరశురాములు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన మహోన్నత నేత బద్దం ఎల్లారెడ్డి

**- సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన మహోన్నత పోరాట సేనాని, స్వాతంత్ర్య సమరయోధుడు బద్దం ఎల్లారెడ్డి అని సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు.బద్దం ఎల్లారెడ్డి 46వ వర్ధంతి సందర్భంగా సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నగరంలోని కోతిరాంపూర్ బైపాస్ రోడ్డులో గల బద్దం ఎల్లారెడ్డి విగ్రహానికి చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబు పాలనకు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రైతాంగ ఉద్యమానికి నాయకత్వం వహించిన గొప్ప విప్లవకారుడు బద్దం ఎల్లారెడ్డి అని అన్నారు. కరీంనగర్ తొలి పార్లమెంట్ సభ్యుడిగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యుడిగా పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా, నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

**- లారీ, కారు ఢీ - భార్యభర్తల మృతి**

**- కూతురు పరిస్థితి విషమం**

**సూర్య మెట్‌పల్లి**

నిజామాబాద్ జగిత్యాల జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. ఈ ఘటనలో నిజామాబాద్ జిల్లా ఆర్మూ ర్ మండలం మంథని గ్రామానికి చెందిన కోటగిరి మోహన్, లావణ్య దంపతులు మృతి చెందగా వారి కుతురు కీర్తన పరిస్థితి విషమించటంతో ఆర్మూర్ పట్టణంలోని కో ప్రైవేటు చికిత్స అందిస్తున్నారు.

## 16 లక్షల నిధుల పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్.

**- బాధ్యతలు స్వీకరించిన వారంలోపే కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధులు. హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు.**

**- సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్.**

**సూర్య రామడుగు**

రామడుగు మండలం కొరటపెల్లి గ్రామంలో శనివారం పలు అభివృద్ధి పనులకు గ్రామసర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ కి 10 లక్షలు వంట గది షెడ్ కి 4 మరుగుదొడ్ల కోసం 2 లక్షలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మొత్తం 16 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన వారంలోపే ఈ నిధులు మంజూరు చేయించడంతో సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ పట్ల గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ఉప సర్పంచ్ మన్నే విక్రమ్,గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ సుధీర్ కుమార్,దాసరి మానస రవితేజ కలిగేటి శ్రీకాంత్ మేకల మమత మనోహర్,మేకల అభిషేక్,గాదె భూమయ్య,నెల్లి నీలమ్మ శంకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎలిగేడు లో మొదటి గ్రామసభ

**ఎలిగేడు - సూర్య**

ఎలిగేడు లోని మొదటిసారి గ్రామ సభను నిర్వహించడం జరిగినది. గ్రామ సభలో సర్పంచ్ కప్పల ప్రవీణ్ మాట్లాడుతూ. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సకాలంలో సదుపాయాలు పేద ప్రజలకు అందించాలని దాంతోపాటు కొత్తగా ఏర్పడిన పాలకవర్గం ఎమ్మెల్యే సహాయ సహకార%శీ%తో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలన్నీ అందించాలన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ..

**- బుర్ర శోభ సోము..**

**సూర్య బోయినపల్లి..**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మండలంలోని తడగొండ గ్రామంలో మొదటి విడతలో బుర్ర శోభ సోము కు మంజూరు అయిన సందర్భంగా శనివారం గ్రామ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి భూమి పూజ చేశారు. సోము మాట్లాడుతూ నాకు ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలి.

**- ఎంపీడీవో మహమ్మద్ సలీం.**



**సూర్య సారంగాపూర్**

మండలంలోని నిరుపేద కుటుంబాల కూలీలకు వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా పని కల్పించాలని సారంగాపూర్ ఎంపీడీవో మహమ్మద్ సలీం తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎక్కువ మంది కూలీలతో పనులు చేయించాలని హాజరైనటువంటి కూలీలకు సరైన ఏర్పాట్లు చేయాలని క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎక్కువ సంఖ్యలో కూలీలు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బంది నీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు స్వప్న ,క్షేత్ర సహాయకులు రవి పాల్గొన్నారు..

## టీ.ఎన్.జీ. ఓ ఫంక్షన్ హాల్‌లో నూతన విలాసాగర్ సర్పంచ్‌కి సన్మానం

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ లోని జిల్లా కేంద్రంలో గల టి.ఎన్.జి.ఓ ఫంక్షన్ హాల్‌లో జడ్పీ హెచ్ఎస్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగు ల కనకయ్యకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,జడ్.పి.హెచ్.ఎస్ అభివృద్ధి కమిటీ జన రల్ సెక్రెటరీ గడప కోటేష్, ట్రెజరర్ రుద్ర ఆంజనేయులు, సత్తయ్య, రాజయ్య, వెంకటేశ్వరరావు, చారి నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

